PRGI Reg No -"APTEL/26/A1193
నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి.... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 167 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 07 - ఆగష్టు - 2026 , వెల రూ.5/-

## వైసీపీ అరాచకాలకు చెక్ పెట్టడానికి
# 2 నిమిషాలు చాలు
### - కేబినెట్ భేటీలో చంద్రబాబు

- రాజకీయం ముసుగులో జగన్ నేరాలకు పాల్పడుతున్నారన్న చంద్రబాబు
- డీఎస్సీపై వైసీపీ శ్రేణులు కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శ
- వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కూటమి శ్రేణులకు పిలుపు

**నేటి శుభోదయ, అమరావతి :** రాజకీయం ముసుగులో మాజీ సీఎం జగన్ తీవ్ర నేరాలకు పాల్పడుతున్నారని, వైసీపీ నేతల అరాచకాలకు చెక్ పెట్టడానికి తమకు కేవలం రెండు నిమిషాలు చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘాటుగా హెచ్చరించారు. అమరావతి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీ ప్రక్రియపై కోర్టు చివాట్లు పెట్టినా పట్టించుకోకుండా వైసీపీ శ్రేణులు కావాలనే వివాదాలు సృష్టిస్తూ రాద్ధాంతం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ వ్యవహారంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని, తప్పుడు ఆరోపణలను క్షేత్రస్థాయిలో గట్టిగా తిప్పికొట్టాలని టీడీపీ నేతలు, శ్రేణులకు సీఎం సూచించారు. జగన్ ఎక్కడైనా పరామర్శలకు వస్తున్నారంటేనే అసలు ఏం జరుగుతుందోనని జనాలు భయపడే పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు.



## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం



- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం
- గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. 2026–27 నుంచి 2035–36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ....

2

## ఆంధ్రప్రదేశ్‌కు మరో రెండు ఎయిమ్స్ ఇవ్వండి
### : కేంద్రానికి జనసేన ఎంపీ విజ్ఞప్తి



- రాయలసీమ, ఉత్తరాంధ్రలో ఒక్కోటి ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- మంగళగిరి ఎయిమ్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని కోరిన ఎంపీ
- కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాకు వినతిపత్రం సమర్పణ

**నేటి శుభోదయ, మంగళగిరి :** ఆంధ్రప్రదేశ్‌కు మరో రెండు అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలను (ఎయిమ్స్) మంజూరు చేయాలని జనసేన పార్టీ రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఒక్కోటి చొప్పున వీటిని ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు....

2

## బొండా ఉమా రౌడీలను పోగేసి దాడికి పాల్పడ్డారు : పేర్ని నాని

- వైసీపీ దీక్షా శిబిరంపై అధికారమదంతో బొండా ఉమా దాడి చేశారన్న పేర్ని నాని
- ఇలాంటి దాడులు రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చలా మిగిలిపోతాయని వ్యాఖ్య
- ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్న పేర్ని నాని

**నేటి శుభోదయ,విజయవాడ :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ చేపట్టిన నిరాహార దీక్షా శిబిరంపై టీడీపీ శ్రేణులు దాడి చేసి టెంట్‌ను తొలగించారంటూ మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమా అధికారమదంతో రౌడీలను పోగేసి ఈ దాడికి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీ జరుపుతున్న ఇటువంటి దాడులు ఒక మాయని మచ్చగా మిగిలిపోతాయని విమర్శించారు. బొండా ఉమా వంటి రౌడీలను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శునకానందం పొందుతున్నారని, అయితే ఈ ఆనందం ఎంతో కాలం నిలవదని పేర్ని నాని మండిపడ్డారు. శిశుపాలుడి పాపాలు పండినట్లే చంద్రబాబు ప్రభుత్వ పాపాలను కూడా ప్రజలు లెక్కిస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. "చంద్రబాబును ఏమైనా అంటే ఇళ్లకు వచ్చి కొడతామని బెదిరిస్తున్నారు. మీ చేతనైంది చేసుకోండి, ఎంతమందిని కొడతారో మేమూ చూస్తాం" అంటూ సవాల్ విసిరారు.



## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..



- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం
- సాధారణ వినియోగదారులకు ప్రభావం ఉండదని సంకేతాలు

2

## రిజర్వేషన్లపై భగవత్ కీలక వ్యాఖ్యలు..
### - లబ్ధి పొందిన వారికి ప్రత్యేక సూచన



- అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాలన్న భగవత్
- రిజర్వేషన్లను అంబేడ్కర్ దృక్పథంలో చూడాలని సూచన
- లబ్ధి పొందిన వారు కోటా వదులుకోవాలని పిలుపు
- అలాంటి ఆలోచనను ప్రోత్సహించాలని వ్యాఖ్య
- రిజర్వేషన్ల అమలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని హితవు
- సామాజిక అసమానతలు తగ్గితే కోటా అవసరం తగ్గుతుందని వివరణ

2

### తాగుబోతుల కారు బీభత్సం..
## వైద్య విద్యార్థిని బ్రెయిన్ డెడ్

- రాజమండ్రి మాల్ వద్ద కారుతో స్కూటీని ఢీకొట్టిన యువకులు
- కిందపడిన వైద్య విద్యార్థినిపై నుంచి కారు పోనివ్వడంతో తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్‌కు గురైన 28 ఏళ్ల ప్రియాంక
- మద్యం మత్తులో ఉన్న ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులను అరెస్ట్ చేసిన పోలీసులు



2

## పార్లమెంట్‌లో స్కిట్: రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలపై కోర్టులో ఫిర్యాదు

- రాహుల్ గాంధీ సహా ఐదుగురు విపక్ష ఎంపీలపై బీహార్ కోర్టులో ఫిర్యాదు
- అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగంపై స్కిట్ వేయడంపై అభ్యంతరం
- మత మనోభావాలను దెబ్బతీశారంటూ న్యాయవాది రాజీవ్ రంజన్ పిటిషన్



2

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 11వ రోజూ విజయవంతం

- 11 రోజుల్లో 30.38 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు
- నేడు అత్యధిక ఇళ్లను 3.40 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను ప్రతి ఇంటికీ వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- టెక్నాలజీ ద్వారా కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న నారా లోకేష్



**నేటి శుభోదయ, ఖైరతాబాద్ :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం – 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 11వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11వ రోజున రాష్ట్రవ్యాప్తంగా 3.40 లక్షల గృహాలను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో ఇళ్లను సందర్శించడం ఇదే ప్రథమం...

2

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల
# 'గోబర్ధన్' పథకం

**మొదటిపేజీ తరువాయి..** అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది. కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది. సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

# ఆంధ్రప్రదేశ్‌కు మరో రెండు ఎయిమ్స్ ఇవ్వండి
### : కేంద్రానికి జనసేన ఎంపీ విజ్ఞప్తి

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్ర విభజన తర్వాత దాదాపు ఐదు కోట్ల జనాభా ఉన్న ఏపీకి, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఒక్క ఎయిమ్స్ ఏమాత్రం సరిపోదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజలు కార్డియాలజీ, క్యాన్సర్, న్యూరాలజీ, అవయవ మార్పిడి, అత్యవసర ట్రామా కేర్ వంటి ప్రత్యేక వైద్య సేవల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో జమ్ముకశ్మీర్, బిహార్ వంటి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఒకటి కంటే ఎక్కువ ఎయిమ్స్‌లను మంజూరు చేసిందని, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా అవకాశం కల్పించాలని లింగ మనేని రమేశ్ కోరారు. మంగళగిరి ఎయిమ్స్‌లో సమగ్ర క్యాన్సర్ కేంద్రం, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్, న్యూరో సైన్సెస్, అడ్వాన్స్‌డ్ కార్డియాక్ కేర్ సెంటర్ వంటి అత్యాధునిక విభాగాలను ఏర్పాటు చేయాలని, అలాగే అదనపు పడకలు, బోధనా సిబ్బందిని కేటాయించాలని విన్నవించారు.

# పార్లమెంట్‌లో స్కిట్
## రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలపై కోర్టులో ఫిర్యాదు




**మొదటిపేజీ తరువాయి..** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు మరో నలుగురు విపక్ష ఎంపీలపై బిహార్‌లోని ఒక కోర్టులో ఫిర్యాదు నమోదైంది. అయోధ్య రామాలయ విరాళాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పార్లమెంట్ ఆవరణలో ఒక స్కిట్ ప్రదర్శించిన నేపథ్యంలో ఈ ఫిర్యాదు దాఖలైంది. వారి చర్య సనాతన ధర్మ అనుచరుల మనోభావాలను దెబ్బతీసిందని పిటిషనర్ ఆరోపించారు. జమూయి సివిల్ కోర్టులో సీనియర్ న్యాయవాది రాజీవ్ రంజన్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో 1004/2026 నంబర్‌తో ఈ కేసు నమోదైంది. దీనిపై తదుపరి విచారణ తేదీని కోర్టు త్వరలో ఖరారు చేయనుంది. ఈ ఫిర్యాదులో రాహుల్ గాంధీతో పాటు పూర్నియా స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు అవధేశ్ ప్రసాద్, రుచి వీర, ధర్మేంద్ర యాదవ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. "రాహుల్ గాంధీ, పప్పు యాదవ్ తదితరులు సనాతన ధర్మ అనుచరుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారు. తమను తాము హైలైట్ చేసుకోవడానికే ఎంపీలు ఈ నాటకాన్ని ప్రదర్శించారు" అని న్యాయవాది రాజీవ్ రంజన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జులై 31న లోక్‌సభ మకర్ ద్వార్ వెలుపల ఈ స్కిట్‌ను ప్రదర్శించారు. ఇందులో పప్పు యాదవ్ పూజారి వేషధారణలో ఒక విరాళాల పెట్టెతో కూర్చోగా, రాహుల్ గాంధీ సహా ఇతర ఎంపీలు భక్తులుగా వచ్చి అందులో డబ్బులు వేశారు. ఆ తర్వాత పప్పు యాదవ్ ఆ డబ్బును తన జేబులో వేసుకోవడం, దాన్ని మరో ఎంపీ ప్రశ్నించడం వంటి సన్నివేశాలను ప్రదర్శించారు.

# యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

**మొదటిపేజీ తరువాయి..** డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు–2026'ను లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది. ప్రస్తుతం యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది. అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

## తాగుబోతుల కారు బీభత్సం.. వైద్య విద్యార్థిని బ్రెయిన్ డెడ్

**మొదటిపేజీ తరువాయి..** ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో కొందరు యువకులు కారుతో బీభత్సం సృష్టించిన ఘటనలో ఓ వైద్య విద్యార్థిని బ్రెయిన్ డెడ్‌కు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న ప్రియాంక (28), తన స్నేహితురాలితో కలిసి ఓ మాల్ నుంచి స్కూటీపై బయటకు వస్తున్నారు. మాల్ గేటు వద్దకు రాగానే, వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు వారి స్కూటీని ఢీకొట్టింది. కిందపడిపోయిన వారిని చూసి గేటు వద్ద ఉన్న సిబ్బంది, స్థానికులు స్పందించేలోపే, కారు డ్రైవర్ మరోసారి వాహనాన్ని ముందుకు పోనిచ్చి ప్రియాంకపై నుంచి తొక్కించాడు. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం నిందితులు అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు. ఈ ఘటన మంగళవారం జరగ్గా, సీసీటీవీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గురువారం వెలుగులోకి వచ్చింది. తీవ్రంగా గాయపడిన ప్రియాంకను మొదట స్థానిక ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు ప్రకటించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కారు నడుపుతున్న సూరవరపు దశవంత్, అతడి స్నేహితుడు ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్‌ను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ నమవరంలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్నారు. ఘటనకు ముందు మద్యం మత్తులో సినిమా చూసేందుకు మాల్‌కు రాగా, సిబ్బంది వారిని లోనికి అనుమతించలేదు. దీంతో సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి, ఆ కోపంతోనే బయట ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై హత్యాయత్నం కేసుతో పాటు, మాల్ సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించినందుకు మరో కేసు నమోదు చేసినట్లు డీసీపీ ఎ.సుభాష్ వెల్లడించారు.

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 11వ రోజూ విజయవంతం

**మొదటిపేజీ తరువాయి..** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం – 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 11వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11వ రోజున రాష్ట్రవ్యాప్తంగా 3.40 లక్షల గృహాలను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో ఇళ్లను సందర్శించడం ఇదే ప్రథమం. దీంతో గత 11 రోజుల్లో మొత్తంగా 30.38 లక్షల గృహాలకు చేరుకుని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును ప్రతి ఇంటికీ చేరవేశారు. 'ఇంటింటికీ తెలుగు దేశం' కార్యక్రమాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిరంతరం సమీక్షిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటి సందర్శనలు, పార్టీ శ్రేణుల పనితీరుపై ఆయన ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను నారా లోకేశ్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?
### - జగన్‌పై మంత్రి అనిత విమర్శలు

**నేటి శుభోదయ, అమరావతి :** వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఆయన బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. బాధితులను కాకుండా నిందితులను పరామర్శించడం ఏంటని జగన్‌ను నిలదీశారు. ఆయన పర్యటనల్లో చోటుచేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను మీడియాకు ప్రదర్శించారు. ''వైకాపా నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. బెట్టింగ్‌లో నష్టపోయి మృతి చెందిన వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారు. ఆయన కారు కింద ఓ వ్యక్తి పడినా పట్టించుకోకుండా వెళ్లిపోయారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా వైకాపా కార్యకర్తలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పరామర్శల సమయంలో మహిళలపై కూడా దాడులు జరుగుతున్నాయి. పోలీసులను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు'' అని ఆరోపించారు. పరామర్శల పేరుతో నిర్వహిస్తున్న బలప్రదర్శనల వల్ల ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అనిత అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని అయినా జరిగిందా అని జగన్‌ను ప్రశ్నించారు.




# రిజర్వేషన్లపై భగవత్ కీలక వ్యాఖ్యలు..
### - లబ్ధి పొందిన వారికి ప్రత్యేక సూచన

**మొదటిపేజీ తరువాయి..** రిజర్వేషన్లపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే వాటి వల్ల ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా ఎదిగిన వారు స్వచ్ఛందంగా ఆ ప్రయోజనాలను వదులుకోవాలని సూచించారు. ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువత అడిగిన ప్రశ్నలకు భగవత్ సమాధానాలు ఇచ్చారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఎంతకాలం కొనసాగాలనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ఈ అంశాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దృక్పథంలో చూడాలని అన్నారు. రిజర్వేషన్లు రాజకీయ కారణాలతో కాకుండా సామాజిక కారణాలతో అమల్లోకి వచ్చాయని భగవత్ చెప్పారు. సమాజంలో వివక్ష ఉన్నంత కాలం వాటి అవసరం ఉంటుందని తెలిపారు. సంక్షేమ చర్యలు నిజాయతీగా అమలు చేసి సామాజిక అసమానతలు తొలగించిన రోజే రిజర్వేషన్ల అవసరం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్ల ద్వారా ఇప్పటికే ఎదిగిన వారు తమ సమాజంలోని ఇంకా వెనుకబడిన వారికి అవకాశం కల్పించేలా కోటాను వదులుకోవాలనే ఆలోచనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి ఆలోచన ఇప్పటికే కొందరిలో కనిపిస్తోందని చెప్పారు. అలాంటి భావనను ప్రోత్సహించాలని సూచించారు. రిజర్వేషన్ల అమలును రాజకీయాలకు అతీతంగా చూడాలని భగవత్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకోవడం వల్ల సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. వాస్తవానికి సామాజిక ఐక్యత కోసం తీసుకొచ్చిన వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్లపై చర్చ మళ్లీ మొదలైన వేళ భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## యాడికిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి

**యాడికి, ఆగస్టు 6, నేటి శుభోదయ :** తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక సంత మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అధునాతన కళ్యాణ మండపం పనులను ఆయన పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అనంతరం సోమవారం నిర్వహించే వారపు సంతను కుంట ప్రాంతానికి తరలిస్తున్న నేపథ్యంలో, స్థానిక వ్యాపారస్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జె.సి. అభిమానులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రైతులు,కార్మికుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం

- **10న ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడులలో జైల్ భరో**
- **సంయుక్త కిసాన్ మోర్చా - కార్మిక సంఘాల సమావేశం కమిటీ జిల్లా సమావేశం పిలుపు**

**ఏలూరు, ఆగస్టు 06, నేటి శుభోదయ :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్స్ నినాదంతో రైతులు, కార్మికులు,వ్యవసాయ కార్మికులు,కౌలు రైతుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఆగస్టు 10న ఏలూరు,జంగారెడ్డిగూడెం,నూజివీడులలో జైల్ భరో కార్యక్రమం చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా – కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ జిల్లా సమావేశం పిలుపునిచ్చింది. గురువారం ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. క్విట్ ఇండియా డే ఆగస్టు 9న ఆదివారం కావడంతో ఆగస్టు 10న జైల్ భరో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్ ) జిల్లా కార్యదర్శి ఎస్.కె.బాషా, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస డాంగే, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఇస్సాకు,పి.రవి కుమార్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ.అప్పలరాజు మాట్లాడారు. కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. దేశ



సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతోందని, కార్పొరేట్ కంపెనీలో లూటీకి అవకాశం కల్పించడం అత్యంత దుర్మార్గమన్నారు. అమెరికాతో భారత్ చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వలన దేశ వ్యవసాయరంగం తీవ్రంగా దెబ్బతింటుందని, రైతాంగం మరింత సంక్షోభంలో కూరుకుపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా సామ్రాజ్యవాదులకు మోడీ ప్రభుత్వం లొంగిపోవడం ఆనాటి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తికి పూర్తి విరుద్ధమన్నారు. దేశంలో రైతులు,కార్మికులు,వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీరి సమస్యలు పరిష్కరించాలని, అందుకు అనుకూలమైన విధానాలు కావాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పంటలకు మద్దతు ధరలు కల్పించి అందుకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలన్నారు. కౌలు రైతుల రక్షణకు చట్టం తేవాలన్నారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మంగళగిరి ఆసుపత్రి పనులను వేగవంతం చేసిన ప్రభుత్వం

**మంగళగిరి, ఆగస్టు 06, నేటి శుభోదయ :** మంగళగిరి పట్టణ పరిధిలో రూ. 33 కోట్లకు పైగా అంచనా వ్యయంతో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని విస్తరిస్తున్నారు. గతంలో ఉన్న పరిమిత పడకల స్థానంలో ఈ కొత్త భవనాన్ని అన్ని ఆధునిక వసతులతో నిర్మిస్తున్నారు. ఇందులో అత్యవసర వైద్య విభాగం, ఐసియు, ఆపరేషన్ థియేటర్లు, శస్త్రచికిత్స విభాగాలు, స్త్రీ, శిశు సంక్షేమ వార్డులు ప్రత్యేకంగా అందుబాటులోకి రానున్నాయి.

**– మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి**

స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నిర్మాణ నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పనులకు ఎలాంటి నిధుల కొరత లేకుండా చూస్తామని, కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**– స్థానిక ప్రజలకు తీరనున్న వైద్య కష్టాలు**

ప్రస్తుతం మంగళగిరి, దాని పరిసర గ్రామాల ప్రజలు అత్యవసర వైద్యం కోసం గుంటూరు లేదా విజయవాడలోని ఆసుపత్రులపై



ఆధారపడాల్సి వస్తోంది. ప్రమాదాలు లేదా తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు దూరప్రాంతాలకు వెళ్లేసరికి సమయం వృథా అవుతోంది. అయితే, ఈ 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే స్థానికంగానే ఉచితంగా అత్యుత్తమ స్థాయి వైద్య సేవలు అందుతాయి. దీనివల్ల వేలాది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు త్వరితగతిన వైద్య సహాయం అందుతుంది.భవన నిర్మాణం పూర్తయిన వెంటనే అవసరమైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నియామకంతో పాటు ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చడానికి వైద్యారోగ్య శాఖ సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది.

## రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

**అనంతపురం బ్యూరో ఆగస్టు 06 , నేటి శుభోదయ :** కాటా వద్ద కొంత మంది మండి వ్యక్తులు నిలబడి రైతులను తమ మండికి రావాలని, డబ్బులు ఎక్కువగా ఇస్తామని చెప్పి చివరికి మోసం చేస్తున్నారని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను పరిశీలించి కొంతమంది మండి వ్యక్తుల రైతులను మోసం చేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో చైర్ పర్సన్ బల్లా పల్లవి కొంతమంది మండి వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై రైతుల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇదే సమస్య గురించి ఇప్పటికే మూడోసారి మీ దృష్టికి తీసుకొస్తున్నాం. రైతులు తమకు నచ్చిన మండికి వెళ్లి, తమ సరుకును అమ్ముకుంటారు. ఇకపై ప్రతిరోజూ సాయంత్రం సమయంలో తప్పనిసరిగా మైక్ ద్వారా ప్రకటన చేయాలి. రైతులు తమకు నచ్చిన మండికి వెళ్లి



తమ సరుకును అమ్ముకునే స్వేచ్ఛ కలిగి ఉంటారు. ఎవరూ రైతులను బలవంతం చేయకూడదు లేదా తప్పుదారి పట్టిస్తే మండి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ బల్లా పల్లవి హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ లో కరువు పరిస్థితి పై భారత పార్లమెంట్ లో గళమెత్తిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**నంద్యాల, ఆగస్టు 6, నేటి శుభోదయ :** భారత పార్లమెంట్ జీరో అవర్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఆంధ్రప్రదేశ్‌లో కరువు పరిస్థితిపై గళమెత్తారు.లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ లోక్ సభ స్పీకర్ నుద్దేసించి సార్ ఈ రోజు నేను లోక్ సభ ముందు ఒక అత్యంత ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించడానికి నిలబడ్డాను. తీవ్రమైన ఎల్ నినో పరిస్థితుల ఫలితంగా, నా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర కరువు నెలకొందనీ. జూన్‌లో 25 శాతం వర్షపాతం లోటు నమోదవ్వగా, జూలైలో ఇప్పటివరకు ఈ లోటు 40 శాతం దాటిందని. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ రుతుపవనాల వర్షకాలం సుమారు 27 శాతం మొత్తం లోటుతో ముగిసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల అనేక జిల్లాల్లో విస్తృతమైన, తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, భారతదేశానికి వరి ధాన్యాగారంగా కూడా ఉన్న నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఖరీఫ్ పంటల చక్రంపై ఇది తీవ్ర ప్రభావం చూపిందన్నారు. మా రాష్ట్ర ప్రభుత్వం మా రైతులకు మద్దతు ఇవ్వడానికి చేయగలిగినంత ఉత్తమంగా కృషి చేస్తోందని. తీవ్ర కరువును ఎదుర్కొనే అవకాశం ఉన్న 105కు పైగా మండలాలను,, మోస్తరు కరువును ఎదుర్కొనే అవకాశం ఉన్న మరో 208 మండలాలను మేము గుర్తించామన్నారు. విపత్తులకు ముందు ముందస్తు ప్రణాళిక, సమన్వయ ప్రతిస్పందన, సకాలంలో ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణాలను, జీవనోపాధులను కాపాడాలని ఎల్లప్పుడూ విశ్వసించే మా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మా ఉమ్మడి ప్రభుత్వం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్ డిఆర్ఎఫ్) కింద సుమారు రూ. 479.01 కోట్లు విడుదల చేయగా, దీర్ఘకాలిక విపత్తు నివారణ ప్రాజెక్టుల కోసం రూ. 521.17 కోట్లు కేటాయించిందన్నారు. ఇతర రాష్ట్రాలు కరువుతో పోరాడుతున్నప్పుడు, మా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత మాకు కరువును తగ్గించడంలో సహాయపడిందని. ఆయన తన దీర్ఘకాలిక దార్శనికతతో రాయలసీమ ప్రాంతాన్ని రత్నాల సీమగా మార్చిన నాయకుడనీ, వైఎస్సార్‌సీపీ పాలనలో 2019 నుండి 2024 మధ్య నా రాష్ట్రంలోని అన్ని కీలక నీటిపారుదల ప్రాజెక్టులు, డ్యామ్‌లు నిర్లక్ష్యానికి గురయ్యాయనీ. దీనివల్ల మా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, 2029 నాటికి రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చి, స్వర్ణాంధ్రను నిర్మించాలన్న మన దార్శనికతను సాకారం చేసేందుకు, 36 ప్రాజెక్టుల పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 35,000 కోట్లు ఖర్చు చేయనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేయగలిగినంత ఉత్తమంగా చేస్తోందని. మీ ద్వారా భారత ప్రభుత్వంకు నా విజ్ఞప్తి ఏమంటే.సార్, కరువు పరిస్థితిని ఎదుర్కోవడానికి పూర్తి మద్దతు ఇవ్వాలని మేము అభ్యర్థిస్తున్నాము. భూగర్భ జలాల పునరుజ్జీవనం, కరువును తట్టుకునే పంటలకు సాంకేతిక మద్దతు, 'ప్రతి బొట్టుకు ఎక్కువ పంట' కార్యక్రమాన్ని విస్తరించడం, వర్షపు నీటి సేకరణ కేంద్రాల నిర్మాణం కోసం మనం కలిసి దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించుకోవాలనీ, వ్యవసాయ రంగంలోని ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాలలో మా రైతులకు శిక్షణ ఇవ్వాలని కూడా మేము కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో అవసరమైన అన్ని సహాయాన్ని అందించి భారత ప్రభుత్వం మాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిందనీ. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రతికూల ప్రభావాన్ని నివారించడానికి మా రాష్ట్ర ప్రభుత్వానికి, మా రైతులకు మరోసారి మద్దతు ఇవ్వాలని మేము మిమ్మల్ని కోరుతున్నామనీ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో తన వాణి వినిపించారు..

## ఈనెల 9న విజయవాడ ప్రెస్ క్లబ్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, సర్దార్ గౌతు లచ్చన్న ల జయంతి వేడుకలు

**-జై గౌడ సేన జాతీయ సంఘ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మోర్ల ఏడుకొండలు**







**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** బహుజన వర్గాల సర్దార్ లు శ్రీశ్రీశ్రీ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ , శ్రీశ్రీశ్రీ సర్దార్ గౌతు లచ్చన్నల జయంతిని ఈనెల 9 తేదీ ఆదివారం విజయవాడ గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించనున్నట్లు జై గౌడ సేన జాతీయ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మోర్ల ఏడుకొండలు తెలిపారు.జయంతి సందర్భంగా నిర్వహించే శోభయాత్ర, జెండా ఆవిష్కర్న, జెండా ఉచిత పంపిణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గౌడ సంఘ నాయకులు, గౌడ సంఘీయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమపథకాలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు




**పెనమలూరు, ఆగష్టు 6,నేటి శుభోదయ :** జగన్ రెడ్డి ప్రభుత్వంలో పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులు పెడుతూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పాలన సాగించాడని,అటువంటి రాక్షసుడు చేతికి అధికారం రాకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ దేవోలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి కోరారు.గురువారం పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని యనమలకుదురు లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అందరూ ఏకతాటిపై కొచ్చి, కూటమి పార్టీ ల అభ్యర్థులను గెలిపించుకొని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని, అమరావతి రాజధాని నిర్మాణం జరగాలన్న, పోలవరం పూర్తి కావాలన్నా, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్న, నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన జరగాలన్న ,మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న,రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్న మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటేనే అది సాధ్యం అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రివర్యులు నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తుంటే,గొడ్డలి పార్టీ నాయకులు మాత్రం విషం చిమ్ముతున్నారని విమర్శించారు.జగన్ రెడ్డికి ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజల అధికారం ఇస్తే ఏం చేశాడో యావత్ భారత దేశం చూసింది అన్నారు. అన్ని వర్గాల ప్రజల బతుకులు చిన్నాభిన్నం చేసి, రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటం ఆడాడు అన్నారు.150 యొక్క సీట్ల నుండి 11 సీట్లకి దింపి, ప్రతిపక్ష హోదా కూడా లేకుండా రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డిని చీ కొడితే, ఇంకా సిగ్గు లేకుండా రాష్ట్ర అభివృద్ధిపై, రాష్ట్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు.జగన్ రెడ్డి, వైసీపీ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని, ఒక్కసారి నమ్మి ఓటేసిన అందుకే మన జీవితాలతో చెలగాటలాడాడని, మనకి రాక్షస పాలన వద్దని, రామరాజ్యమే కావాలని ప్రజలందరినీ కోరారు. స్థానిక ప్రజలందరూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన కి సంతృప్తిగా ఉన్నారని, కూటమి నాయకులు ఎక్కడికి వెళ్లినా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, మాజీ జడ్పిటిసి బొగ్గవరపు శ్రీనివాసరావు, భూఖ్య రాజ ఎడ్లపల్లి సురేష్, బలగం నాగరాజు, దివి ఉమామహేశ్వరరావు, చిర్రావూరి శేషు, తాడిశెట్టి ప్రసాద్, కందుల శివరాం, కొక్కిలిగడ్డ సంగీతరావు, సంపర శేఖర్, బుంగ బాలస్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఉన్నత ప్రమాణలతో జూనియర్ కళాశాల 2.55 కోట్లు తో నిర్మాణం

## -ఎమ్మెల్యే బొలిశెట్టి"



**తాడేపల్లిగూడెం ఆగస్టు6, నేటి శుభోదయ :** పట్టణంలో జూనియర్ కళాశాలను ఉన్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నామని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక గణేష్ నగర్ లో పి4 :విధానంలో, ప్రజల భాగస్వామ్యంతో రూ 2.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. నాణ్యత లోపాలు లేకుండా ఉన్నత ప్రమాణాలతో నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువులు ఆగకుండా ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో పి4 విధానంలో కళాశాల నిర్మాణం చేపట్టామన్నారు. జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. కళాశాల నిర్మాణాన్ని ప్రత్యేక పర్యవేక్షణ తో బాధ్యతాయుతంగా పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజల సహకారంతో పి 4 విధానంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టామన్నారు. రాజకీయ దురుద్దేశాలతో ఒకరిద్దరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.విష ప్రచారాలను పట్టించుకోకుండా లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నిస్వార్థంగా చేసే సేవలు, దాతృత్వ కార్యక్రమాలే శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. నిజాయితీగా పనిచేస్తే దాతలు సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, అడపా ప్రసాద్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# చోరీ కేసుకు తెర, అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

- **రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం**
- **మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక బృందాల వేట.**




**నంద్యాల,ఆగస్టు 4, నేటి శుభోదయ :** నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన ఇంటి చోరీ కేసును ఛేదించి,కర్ణాటకకు చెందిన అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్,ఐపీఎస్ మీడియా సమావేశంలో వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని,వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. 2025 మార్చి 7న నంద్యాల పట్టణంలోని శివసాయి గార్డెన్ ప్రాంతంలో నివసిస్తున్న కోదండరామిరెడ్డి దంపతులు ఇంటికి తాళం వేసి,బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారు ఆభరణాలను అపహరించారని ఎస్పీ వివరించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కేసు దర్యాప్తును నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుస్మిత,ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు చేపట్టాయని ఎస్పీ తెలిపారు. గురువారం నంద్యాల రైతునగర్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా పోలీసులను చూసి ఓ అనుమానితుడు తప్పించుకునేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకుని విచారించగా,చోరీ కేసులో తన ప్రమేయాన్ని అంగీకరించినట్లు చెప్పారు.అరెస్టైన నిందితుడు కర్ణాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లా దండేలికి చెందిన జాఫర్ అలీ మహమ్మద్ హనీఫ్ సాగర్ (36) సం"అని, అతని వద్ద నుంచి దొంగిలించిన 115 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.కేసులో రెండో నిందితుడు నితీశ్ డాప్లే మృతి చెందగా,మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వెల్లడించారు.ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన నంద్యాల తాలూకా సీఐ ఆర్.ఈశ్వరయ్య,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి.సురేష్ కుమార్తో పాటు పోలీసు అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.నేరాల నియంత్రణకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# డీఎస్సీ పై నాలుగు రోజుల దీక్షలకు శ్రీకారం

- **రాప్తాడులో వైఎస్సార్‌సీపీ నిరసన**
- **నిరుద్యోగులతో కలిసి తొలి రోజు దీక్ష**




**అనంత పురం బ్యూరో ఆగస్టు 06 నేటి శుభోదయ ;**రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా రాప్తాడులో వైఎస్సార్‌సీపీ నాలుగు రోజుల రిలే నిరాహార దీక్షలను గురువారం ప్రారంభించింది. ఎస్కేయూ వద్ద మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో జరిగిన దీక్షలకు పార్టీ నాయకులు, యువత, నిరుద్యోగులు సంఘీభావం తెలిపారు. వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస గోపాల్‌రెడ్డి, యువజన విభాగం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షుడు మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డితో పాటు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, పార్టీ శ్రేణులు, యువత వచ్చి సంఘీభావం తెలిపారు. 25 డీఎస్సీ నియామకాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.డీఎస్సీ పోస్టుల భర్తీలో పారదర్శకత లోపించిందని, అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.నాలుగు రోజుల రిలే దీక్షల్లో భాగంగా తొలి రోజు లింగారెడ్డి, హేమంత్‌కుమార్, శివ, షెక్షా, మహానంది, చిరంజీవి, అర్జున్, సురేష్, గౌతమ్, సుకుమార్, గోవర్ధన్‌రెడ్డి, నవీన్, మనప్రీత్‌రెడ్డి దీక్షలో పాల్గొన్నారు..

# న్యూటన్స్ విద్యార్థుల ప్రతిభ



**మాచర్ల రూరల్: ఆగస్టు 6 ,నేటి శుభోదయ :** మాచర్ల పట్టణ సమీపంలోని న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 05-08-2026 తేదీన నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన 71 మంది విద్యార్థులు ప్రముఖ సంస్థలో ఉద్యోగాలను సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ క్యాంపస్ డ్రైవ్‌ను ప్రముఖ ఐటీ రిక్రూట్‌మెంట్ సంస్థ గ్రాడ్ గురు (Grad Guru) నిర్వహించింది. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.6 లక్షలు (₹6 LPA) అందనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ జున్నా శ్రీనివాస రెడ్డి గారు, అకాడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎన్. నరసింహారావు గారు, వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహారావు గారు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై. రాజారెడ్డి గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖాసీం గారు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ అద్భుతమైన ఫలితం విద్యార్థుల కృషికి, కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ మరియు సమర్థవంతమైన ప్లేస్‌మెంట్ కార్యక్రమాలకు నిదర్శనమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రముఖ సంస్థలను కళాశాలకు ఆహ్వానించి విద్యార్థులకు అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు

# చెత్తతోనే ఆదాయ బాట

**పులిచెర్ల, ఆగస్టు 6 ,నేటి శుభోదయ :** చెత్త నుంచి సంపద సృష్టించి గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచాలని చిత్తూరు డివిజన్ పంచాయతీ అధికారి సురేష్‌బాబు సూచించారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ అభివృద్ధి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డంపింగ్ యార్డులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఇంటి పన్నులను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ రథం పనితీరును సమీక్షించారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో హరికుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



# నీరా పరిశ్రమకోసం తాడి బోర్డును ఏర్పాటు చేసి వెయ్యి కోట్లరుపాయల నిధులు కేటాయించాలి



**గొల్లపూడి, ఆగష్టు 6 , నేటి శుభోదయ :** నీరా పరిశ్రమ కోసం తాడి బోర్డు ను ఏర్పాటు చేసి 1000కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ దేవో లెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి కోరారు. గురువారం గొల్లపూడి లోని బి. సి. భవనంలో జి. ఎం. భీమశంకర్ అధ్యక్షతన నిర్వహించిన డైరెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ గౌడ విద్యార్థి, విద్యార్థినులకు విదేశీ విద్య అమలు చేయాలని,గౌడ కుటుంబాలకు కల్లు గీత వృత్తి లేని సమయంలో గౌడ కుటుంబాలకు నెలకు రు.20 అందించాలని,గౌడ కమ్యూనిటీ భవనాలకు స్థలం మరియు నిధులు మంజూరు చేయాలన్నారు.కల్లు గీత కార్మికులకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి,అంగవైకల్యం చెందిన వారికి గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనిముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న గౌడ కుటుంబాలకు మరింత మేలు చేయాలని ఆకాంక్షతో వారికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పేద గౌడ కుటుంబాలకు ఉపాధి లభించే విధంగా వారికి సబ్సిడీతో కూడిన రుణాలు, చేతి వృత్తుల వారికి పనిముట్లు, అనేక రకాల అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అందిస్తూ గౌడ కుటుంబాలకు మేలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమాలన్నీ రాష్ట్రంలో ఉన్న గౌడ సంగీయులకు, వారి కుటుంబాలకు వివరించి, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్రవ్యాప్తంగాతీసుకువెళ్లే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లు శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, మట్ట ప్రకాష్ గౌడ్, వీరమల్ల వరలక్ష్మి, కందుల వెంకటరమణ, జంపాని రామచంద్ర గౌడ్, బడుగు శ్రీకాంత్, వెలగాన సూర్యారావు, పామర్తి వెంకటరామయ్య, మట్ట మంగరాజు, తుమ్మల చంగయ్య, బీసీ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీ పై నాలుగు రోజుల దీక్షలకు శ్రీకారం




**అనంత పురం బ్యూరో ఆగస్టు 06, నేటి శుభోదయ :** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా రాప్తాడులో వైఎస్సార్‌సీపీ నాలుగు రోజుల రిలే నిరాహార దీక్షలను గురువారం ప్రారంభించింది. ఎస్కేయూ వద్ద మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో జరిగిన దీక్షలకు పార్టీ నాయకులు, యువత, నిరుద్యోగులు సంఘీభావం తెలిపారు. వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస గోపాల్‌రెడ్డి, యువజన విభాగం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షుడు మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డితో పాటు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, పార్టీ శ్రేణులు, యువత వచ్చి సంఘీభావం తెలిపారు. 25 డీఎస్సీ నియామకాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.డీఎస్సీ పోస్టుల భర్తీలో పారదర్శకత లోపించిందని, అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.నాలుగు రోజుల రిలే దీక్షల్లో భాగంగా తొలి రోజు లింగారెడ్డి, హేమంత్‌కుమార్, శివ, షెక్షా, మహానంది, చిరంజీవి, అర్జున్, సురేష్, గౌతమ్, సుకుమార్, గోవర్దన్‌రెడ్డి, నవీన్, మనప్రీత్‌రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో బుద్దవరం రోడ్డుకు మోక్షం





**తాడేపల్లిగూడెం ఆగస్టు 6 గన్నవరం, నేటి శుభోదయ :** సోషల్ మీడియాలో ఓయువకుడు పెట్టిన పోస్టుకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పందించి రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. గన్నవరం పట్టణంలోని బుద్ధవరం రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడి వర్షపు నీరు నిలిచిపోవడంతో అధ్వాన్నంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను స్థానికులు ఫొటోలతో సహా సోషల్ మీడియాలో పెట్టడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ రహదారి పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. గన్నవరం విజయవాడ ప్రధాన రహదారిపై బుద్ధవరం బస్టాప్ వద్ద నుండి గన్నవరం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సుమారు 780 మీటర్ల మేరకు రహదారి పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి వెంటనే నిర్మాణ పనులను మొదలు పెట్టారు. ప్రస్తుతం రహదారి గుంటల్ని సరిచేసి రెండు పొరల వెట్ మిక్స్ ని పరిచారు. దీనిపైన తారుతో మరో లేయర్ వేయనున్నారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తన సమస్యను కేవలం సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ కు స్పందించి రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వెంకట్రావుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# కురుబ సంఘం జిల్లా నూతన అధ్యక్ష ఎన్నిక



**అనంత పురం బ్యూరో ఆగస్టు 06 , నేటి శుభోదయ :** కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున ఆధ్వర్యంలో అనంతపురం నగర సమీపంలో ఉన్న కనకదాస కళ్యాణ మండపంలో శనివారం 8 వ తేదీ కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకోవడం జరుగుతుందని ఆధ్వర్యంలో కురుబ పెద్దలు సమక్షంలో అనంతపురం జిల్లా కురుబ సంఘం నూతన అధ్యక్షులుగా, అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని కురుబ సంఘం నాయకులు డి, జగదీష్, ఆవుల కృష్ణయ్య నీళ్ల పాల రాజగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.8 వ తేదీన ఆదివారం కనకదాస కళ్యాణమండపంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.కురుబ కులానికి పనిచేయడానికి ఆసక్తి ఉన్నటువంటి ప్రతి కులస్తుడు బయలుదేరి కార్యక్రమమును విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలోని కురుబ కులస్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు, యువజన అధ్యక్షులు పదవులను ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# 36వ వార్డులో ఇంటింటికి టీడీపీ



**గుడివాడ, ఆగస్టు 6, నేటి శుభోదయ :** సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూడొద్దు ఆర్టీజీఎస్ లో ఫిర్యాదు చెయ్యాలని ప్రజానీకానికి ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.గుడివాడ పట్టణంలో "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం 36వ వార్డులో ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణం మధ్య జరిగింది. ముందుగా నాగవరప్పాడు సెంటర్లోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాము, అక్కడి నుండి కాలువగట్టు రోడ్డు, వాసవి నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగారు.ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ప్రచార కరపత్రాలను ఇంటింటికి అందజేస్తూ, ప్రభుత్వ పథకాలు సరిగా అందుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.వార్డులోని కొందరు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి స్పాట్ లోనే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.మేము వచ్చే వరకు ఆగకుండా ఏదైనా సమస్య ఉంటే నేరుగా ఆర్టీజీఎస్ లో లేదా ప్రజావేదికలో ఫిర్యాదు చెయ్యాలని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వ మరియు ప్రజా వేదిక వ్యవస్థలు పనిచేస్తాయని ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, వార్డుల్లో తిరుగుతుంటే ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. గ్రామాలు వెళ్లిన, వార్డుల్లో తిరిగిన కూటమి శ్రేణులను ప్రజలు చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నారన్నారు. అంటే కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని దీనికి అర్థం" అన్నారు.రెండేళ్లలో మేము చేసిన సంక్షేమం, అభివృద్ధి ప్రజల ఇంటి గడప వరకు వెళ్లిందనీ, అది చూసినప్పుడు మాకు కూడా డబుల్ ఎనర్జీ వస్తుంది" అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రజల ఆకాంక్షలే మా స్ఫూర్తి అని పేర్కొన్న ఎమ్మెల్యే రాము, రానున్న రోజుల్లో గుడివాడను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. పారదర్శక పాలన, జవాబుదారీతనంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది" అని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ముఖ్యంగా ఒక విషయం చెబుతున్నా చిన్న సమస్యకైనా ఎవరో వస్తారని ఎదురు చూడొద్దనీ, ఆర్టీజీఎస్ లో ఫిర్యాదు చేస్తే, వార్డు స్థాయి యంత్రాంగం నుండి సీఎం స్థాయి వరకు స్పందన ఉంటుందన్నారు. ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు,గుత్తా చంటి , వసంతావాడ దుర్గ రావు, పంచమర్తి శ్రీనివాసరావు, మాదాల సురేష్, నిమ్మగడ్డ సత్యసాయి, కంచర్ల సుధాకర్, రామిదేని వేణు, ఇమ్మానుయేలు, చిత్తజల్లు నాని, రాజబోయిన వంశీ, 36వ వార్డు నాయకులు కొలుసు సతీష్ కుమార్, గొర్ల శ్రీలక్ష్మి, ప్రసాద్, మెరుగుమాల బ్రహ్మయ్య, పెదిబోయన వెంకటేశ్వరరావు, లోయ శివాజీ, పల్లెపాట రాజా, వీర్ల వెంకటేశ్వరావు, సురేష్, మెరుగుమాల శివరామకృష్ణ, పలువురు కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేటి శుభోదయ కథనంతో ఆరిన పగటి దీపాలు

**పులిచెర్ల, ఆగష్టు 6, నేటి శుభోదయ :** చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం, కావేటిగారి పల్లి పంచాయతీ, కొమ్మిరెడ్డిగారిపల్లిలో పగటి పూట కూడా వెలుగుతున్న వీధి దీపాలపై నేటి శుభోదయ దినపత్రికలో ప్రచురితమైన 'పగలే వెన్నెల' అనే కథనానికి ఏపీ ఎస్పీడీసీఎల్ కల్లూరు ఏఈ పురుషోత్తం వెంటనే స్పందించారు. విద్యుత్ సిబ్బందితో వీధి దీపాల నిర్వహణను సరిచేయించి సమస్యను పరిష్కరించారు. సమస్యపై సత్వర చర్యలు తీసుకుని విద్యుత్ వృథాను అరికట్టిన ఏఈ పురుషోత్తంను గ్రామస్తులు అభినందించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన నేటి శుభోదయ దినపత్రికకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు..

# ముర్రుపాలే తొలి టీకా



**పులిచెర్ల, ఆగస్టు 6 నేటి శుభోదయ :** చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం తురకపేట అంగన్‌వాడీ కేంద్రం లో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుహాసిని మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. పసుపు పచ్చ రంగులో ఉండే ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉండి, అది శిశువుకు తొలి టీకా వంటిదని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పార్వతి, యాస్మిన్‌తో పాటు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## జనరల్ బస్సుల్లో ఖాళీ లేక విద్యార్థుల అవస్థలు" 5 రోజుల్లో స్పెషల్ బస్సు సర్వీస్ తెచ్చిన ఎమ్మెల్యే రాము



**నందివాడ,ఆగస్టు 6 , నేటి శుభోదయ :** గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో నందివాడ మండల విద్యార్థులకు స్పెషల్ స్టూడెంట్ బస్సు సర్వీస్ గురువారం ప్రారంభమైంది. గత శనివారం ప్రజావేదికలో విద్యార్థులు జనరల్ బస్సుల్లో ఖాళీ లేక పడుతున్న అవస్థలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, కేవలం ఐదు రోజుల్లోనే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.కాలింగ్ పేటలో ప్రారంభమైన ఈ స్పెషల్ బస్సులో మండల కేంద్రం నందివాడ వద్ద ఎమ్మెల్యే రాము ఎక్కి విద్యార్థులతో కలిసి గుడివాడ వరకు ప్రయాణించారు. ప్రయాణంలో విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన ఎమ్మెల్యే, స్కూళ్లు కాలేజీల్లో వసతులు, ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఉత్సాహంగా సమాధానాలు ఇవ్వగా, ఎమ్మెల్యే చలోక్తులకు అందరూ నవ్వుల్లో మునిగిపోయారు. భవిష్యత్ లో ఏ సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తన వ్యక్తిగత మొబైల్ నెంబర్ ను కూడా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ "విద్యార్థులు చూపిన చైతన్యం వల్లే ఐదు రోజుల్లో ఈ బస్సు సమస్య పరిష్కారమైందన్నారు. ఇదే స్ఫూర్తితో మీ గ్రామాల్లోని ఇతర సమస్యలను కూడా అధికారులు లేదా నా దృష్టికి తీసుకురావాలన్నారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏమైనా చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. చదువులో మీరు రాణించాలంటే మౌలిక వసతులు తప్పనిసరని,అందుకే ముందుగా రవాణా సమస్యను పరిష్కరించాం" అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బంది అంటే అది నాకు ఇబ్బందే" అని స్పష్టం చేశారు.విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే ఈ స్పెషల్ బస్సును ఏర్పాటు చేశామని, బస్సు సక్రమంగా నడవాలని, కాలింగ్ పేట నుండి గుడివాడ వరకు ఉదయం, సాయంత్రం ప్రతి స్టాప్ లో తప్పనిసరిగా ఆపాలని ఆర్టీసీ అధికారులకు స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కొద్దిమంది సాధారణ ప్రయాణికులకు కూడా ఈ బస్సులో అవకాశం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ హక్కులను సాధించుకునేందుకు చేసే పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. స్పెషల్ బస్సు ఏర్పాటుపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు చెప్పారు. ముందుగా నందివాడ సెంటర్లో బస్సు కోసం వెయిట్ చేస్తున్న ఎమ్మెల్యే రాముతో గ్రామస్తులు మాట్లాడారు. గ్రామ మెయిన్ రోడ్డుకి నిధులు మంజూరయ్యాయని త్వరలో రోడ్డు పడుతుందని గ్రామస్తులకు ఎమ్మెల్యే రాము తెలపడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి కుమార్, కొల్లారెడ్డి అంజిరెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు, పలు కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు బస్సులో ప్రయాణించిన వారిలో ఉన్నారు..

## అనంతపురంలో 'రిలే నిరాహార దీక్ష'లు ప్రారంభం



**అనంతపురం బ్యూరో ఆగస్టు 06 , నేటి శుభోదయ :** డీఎస్సీ–2025 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందేనని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి. తొలి రోజు దీక్షలో వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం, ట్రేడ్ యూనియన్ నేతలు, 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్లకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు కూర్చుకున్నారు. దీక్షా శిబిరాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై మండిపడ్డారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు ఇస్తాం, లేకపోతే ప్రతి నెలా నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు రెండేళ్లు గడిచినా హామీని అమలు చేయలేదన్నారు. 25 నెలలకు గాను ఒక్కో నిరుద్యోగికి రూ.75 వేలు బకాయి పడ్డారని తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద రూ.9500 కోట్ల బకాయిలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెలగాటం ఆడారని మండిపడ్డారు. స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని, బేరం పెట్టి పోస్టులను అమ్ముకున్నారని ఆరోపించారు. ఇందుకోసం ఏకంగా జీవోలను కూడా మార్చారని విమర్శించారు. ఇదే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, కదిరిలో అర్హత ఉన్నా అభ్యర్థులకు టీచర్ పోస్టులు రాలేదని తెలిపారు. గుంతకల్లులో ఓ టీడీపీ నాయకుడి కుమార్తె పద్మావతి తనకు అన్యాయం జరిగిందని టీడీపీ జెండాలు పెట్టుకుని కుటుంబ సభ్యులతో మునిసిపల్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేస్తున్నారని తెలియజేశారు. కదిరిలో దివ్యాంగ అభ్యర్థికి అర్హత ఉన్నా పోస్టు రాలేదన్నారు. సదరు అభ్యర్థి తన వైకల్యానికి సంబంధించి మెడికల్ రీఎగ్జామ్ చేసుకుని వెళ్లినా పోస్టు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం మరొకటి కావాలా? అని ప్రశ్నించారు. నారా లోకేష్ రాజీనామా చేసే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.చారు.

## ప్రపత్తులతో వైభవంగా వేల్ కావడి ఉత్సవం





**ఒంగోలు,ఆగస్టు 6, నేటి శుభోదయ :** విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, డీసీపీ (క్రైమ్స్) లతా మాధురి పర్యవేక్షణలో, సౌత్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు ఆధ్వర్యంలో దువ్వాడ, గాజువాక మరియు స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో విస్తృత స్థాయిలో నాకాబందీ, వాహనాల తనిఖీలు మరియు నైట్ బీట్ నిర్వహించడం జరిగింది.నాకాబందీ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు దొంగిలించబడిన వాహనాల గుర్తింపు, నేరస్థుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. రాత్రి వేళల్లో అనవసరంగా సంచరిస్తున్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో అత్యవసర అవసరం ఉంటే మాత్రమే బయటకు రావాలని, పోలీసులు నిర్వహించే తనిఖీలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ప్రజలకు ముఖ్య సూచనలు:– రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై సంచరించవద్దు.– వాహనదారులు తమ వద్ద ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్ సీ ), డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉంచుకోవాలి.– ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును వెంట ఉంచుకుని, పోలీసులు కోరిన వెంటనే చూపించాలి.– అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–112కు సమాచారం అందించాలి.– పోలీసుల తనిఖీలకు పూర్తి సహకారం అందించి, నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు భాగస్వాములు కావాలి. దువ్వాడ, గాజువాక మరియు స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను అరికట్టేందుకు ఇకపై కూడా నాకాబందీలు, వాహనాల తనిఖీలు మరియు నైట్ బీట్‌లను మరింత పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దువ్వాడ ఎస్.ఐ. లక్ష్మి , హెడ్ కానిస్టేబుల్ శ్రీ సురేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి పోలీసు శాఖకు సహకరించాలని సౌత్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు విజ్ఞప్తి చేశారు.సౌత్ క్రైమ్ బ్రాంచ్విశాఖపట్నం సిటీ..

## కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలి



**పెదపాడు ఆగష్టు 6,నేటి శుభోదయ :** కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలని, పట్టిసీమ నీళ్లను కృష్ణా డెల్టాకు మళ్లించి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదపాడు మండలం కొత్తూరు సెంటర్ లో రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. మాకు సాగునీరు ఇవ్వండి మహాప్రభో అంటూ నిరసన వ్యక్తం చేశారు. సాగునీరు విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి జలాలు పెద్ద ఎత్తున సముద్రం పాలవుతున్నాయని, కృష్ణా పరిధిలో అనేక ప్రాజెక్టులకు వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతోందని ఈ పరిస్థితుల్లో కృష్ణా డెల్టా ఆయకట్టు రైతులకు సాగునీరు ఎందుకు అందించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ఏలూరు,పెదపాడు,దెందులూరు మండలాల పరిధిలోని కృష్ణా డెల్టా భూములకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం అన్యాయమన్నారు. సూపర్ ఎల్ నినో ప్రభావం తగ్గుతోందని వార్తలు వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో సాగునీరు అందించాలని కోరారు. కృష్ణా డెల్టా పరిధిలో ఖరీఫ్ లోని వరి పంట సాగు చేస్తారని, రబీలో అపరాల పంటలు వేస్తారని, వరి పంట లేకపోతే పశువులకు మేత కూడా దొరికే పరిస్థితి ఉండదన్నారు. కృష్ణా డెల్టాను ఎడారిగా మారిస్తే రైతులు కవులు రైతులు వ్యవసాయ కార్మికులు ఉపాధి కోసం వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులందరూ నారుమళ్ళు వేశారని, వరి నాట్లకు అవకాశం కల్పించాలని అందుకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు పల్లపోతు రెడ్డియ్య, ఆవాల మోహన రావు, పిలగల సత్యనారాయణ, దన్నే నాగేంద్రరావు, చెనిమేని దుర్గారావు, మానేపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు పుస్తక ప్రదర్శనకు రచయితల పుస్తకాల అందచేత



**ఒంగోలు,ఆగస్టు 06 , నేటి శుభోదయ :** ఒంగోలు నగర పాలక సంస్థ 150 సంవత్సరాల వేడుకల్లో భాగంగా నిర్వహించనున్న పుస్తక ప్రదర్శనకు పలువురు ప్రముఖ రచయితలు, సాహితీవేత్తలు తమచే రచించబడిన పుస్తకాలను అందజేశారు.గురువారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో మాజీ మున్సిపల్ కమిషనర్, 150 వసంతాల ఉత్సవాల కమిటీ ప్రత్యేక అధికారి సంక్రాంతి వెంకటకృష్ణను కలిసి తమ పుస్తకాలను అందజేశారు.పుస్తకాలను అందజేసిన వారిలో కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డా. నూనె అంకమ్మరావు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా. నాగభైరవ ఆదినారాయణ, నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, ప్రముఖ కవులు యు.వి. రత్నం, దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రచయితలు మాట్లాడుతూ, తాము రచించిన పుస్తకాలను త్వరలో ఒంగోలులో నిర్వహించనున్న పుస్తక ప్రదర్శనలో ప్రదర్శించే అవకాశం కల్పించినందుకు 150 వసంతాల ఉత్సవాల కమిటీ ప్రత్యేక అధికారి సంక్రాంతి వెంకటకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శన సాహిత్యాభిమానులకు, యువతకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.

## అనంతలో 9 తేదిన ఉచిత కంటి వైద్య శిబిరం



**అనంత పురం బ్యూరో,ఆగస్టు 06 , నేటి శుభోదయ :** ఆగస్టు 9వ తేదీన ఆదివారం అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్‌లో నిర్వహించనున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్లను ఈరోజు ఘనంగా విడుదల చేశారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ పోస్టర్లను బీజేపీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్ ,రాష్ట్ర సెల్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సేవా దృక్పథంతో నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అశోక్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారుఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 9వ తేదీ న ఉదయం 9.00 గంటల నుండి కంటి పరీక్షలు ప్రారంభమవుతాయని, పరీక్షలు చేయించుకునేవారు ముందుగా వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు ఓ సంస్థ సహకారంతో వైద్యుల సూచన మేరకు ఆపరేషన్ అవసరమైన వారికి కడప జిల్లాలోని పుష్పగిరి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని చెప్పారు. అనంతపురం నుండి కడప వరకు రవాణా, వసతి, భోజన సదుపాయాలు కూడా ఉచితంగా కల్పించబడతాయని తెలిపారు. నగర ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలకు 70932 27885, 6301815453 ఈ నెంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ మల్లారెడ్డి బోయ లక్ష్మణ్, మిట్ట రాజా, వాల్మీకి కుళ్ళాయప్ప, చక్రధర్ యాదవ్,చంద్రశేఖర్, అనిల్, సాయి వివేక్, నాగేంద్ర, కాటమయ్య, రఘు,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో 23,769 సేవల దరఖాస్తులకు ఆమోదం

## - యాడికి తహసీల్దార్ ప్రతాపరెడ్డి



**యాడికి ఆగస్టు 06, నేటి శుభోదయ :** మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ ప్రతాపరెడ్డి గత రెండేళ్లలో అందిన వివిధ పౌర సేవల దరఖాస్తుల పురోగతిని వెల్లడించారు. 2024 ఆగస్టు 1 నుంచి 2026 ఆగస్టు 5 వరకు మొత్తం 11 రకాల సేవలకు సంబంధించి 24,671 దరఖాస్తులు రాగా, వాటిలో 23,769 దరఖాస్తులను ఆమోదించినట్లు తెలిపారు. అలాగే 1,757 దరఖాస్తులను తిరస్కరించామని, ప్రస్తుతం 396 దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.సేవల వారీగా పరిశీలిస్తే సమగ్ర కుల ధ్రువీకరణ పత్రాల కోసం అత్యధికంగా 15,500 దరఖాస్తులు రాగా 15,008 దరఖాస్తులను ఆమోదించినట్లు చెప్పారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు 5,628 దరఖాస్తులు రాగా 5,293 మంజూరయ్యాయని తెలిపారు. రైస్ కార్డుల్లో పేరు చేర్పు, తొలగింపు, బదిలీ తదితర సేవలకు 3,348 దరఖాస్తులు రాగా 2,753 దరఖాస్తులను పరిష్కరించినట్లు వివరించారు. ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందిన 931 ఫిర్యాదుల్లో 850 పరిష్కరించామని, ఒక్కటి కూడా తిరస్కరించలేదని స్పష్టం చేశారు. కొత్త రైస్ కార్డులు, స్ప్లిట్ కార్డులకు సంబంధించి 824 దరఖాస్తులు రాగా, 647 కార్డులు మంజూరు చేశామని తెలిపారు.వీటితో పాటు జనన–మరణ ధ్రువీకరణలు, మ్యుటేషన్లు, ఈడబ్ల్యూఎస్, ఎఫ్–లైన్, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు, సెక్షన్ 22–ఏ తదితర సేవలకు వచ్చిన దరఖాస్తులను కూడా సకాలంలో పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవలను పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా ప్రజలకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 396 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా నేరుగా మీ–సేవ కేంద్రాలు లేదా తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించి దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సూచించారు.

# అర్హులైన చేనేత కార్మికులకు కచ్చితంగా న్యాయం చేయాలి





**యాడికి ఆగస్టు 06 , నేటి శుభోదయ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేనేత నేతన్న సేవలో నకిలీ, తప్పుడు కరెంటు బిల్లుల ఆధారంగా లబ్ధి పొందుతుండటంతో అర్హులైన నిజమైన చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిజమైన కార్మికులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ మండల రెవెన్యూ అధికారి ప్రతాపరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దరఖాస్తులలో అర్హత, అనర్హతల జాబితాను వివరంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అద్దె ఇళ్లలో ఉండే కార్మికుల కరెంటు బిల్లులను ఆసరాగా చేసుకుని ఇతరులు పథకాలను పొందుతున్నారని, చేనేత రంగానికి ఏమాత్రం సంబంధం లేని వారి పేర్లు కూడా అర్హుల జాబితాలో వచ్చాయని తెలిపారు. వీటిపై వెంటనే పునః పరిశీలన జరిపి అసలైన చేనేత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఎమ్మార్వో ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి కచ్చితంగా న్యాయం చేస్తామని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కార్మికులు ఒక హబ్ లాంటిది నిర్మించుకుని, యాడికి లోనే సొంతంగా షాపులు ఏర్పాటు చేసుకుని 'యాడికి బ్రాండ్' పేరుతో చీరలు విక్రయించుకోవచ్చని సలహా ఇచ్చారు.

# మచిలీపట్నంలో 1.43 కోట్ల సైబర్ దోపిడి

## -వృద్ధురాలే టార్గెట్

**మచిలీపట్నం,ఆగస్టు 6, నేటి శుభోదయ :** సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. "ఢిల్లీ పోలీసులం" అంటూ వృద్ధురాలిని బెదిరించి ఏకంగా 1.43 కోట్ల రూపాయలు కాజేశారు. ఈ ఘటన మచిలీపట్నంలో కలకలం రేపింది.పరాసుపేటలో నివాసం ఉంటున్న ఓ వృద్ధురాలు గత రెండు నెలలుగా సైబర్ నేరగాళ్ల టార్గెట్ అయ్యారు. మీరు మనీ లాండరింగ్ కేసులో ఇరుక్కున్నారు అంటూ వాట్సాప్ వీడియో కాల్ చేసిన సైబర్ మోసగాళ్లు ఆమెను భయభ్రాంతులకు గురి చేశారు. మీరు డిజిటల్ అరెస్ట్ అయ్యారు. వెంటనే ఢిల్లీ వచ్చి సరెండర్ అవ్వాలి అంటూ రోజూ ఒత్తిడి తెచ్చారు. తాను వృద్ధురాలినని, ఢిల్లీ వచ్చే స్తోమత లేదని, స్థానిక పోలీసులను కలుస్తానని ఆమె ఎంత వేడుకున్నా లాభం లేకపోయింది.అంతేకాదు, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పేరుతో ఫేక్ వీడియో కాల్ చేసి "మీ ఆస్తులు, బ్యాంక్ ఎకౌంట్లను కోర్టు అటాచ్ చేస్తుంది" అని బెదిరించారు. "విషయం బయటకు చెబితే మీపై మనీ లాండరింగ్ చేసిన ముఠా దాడి చేసి చంపేస్తుంది" అంటూ ప్రాణహాని బెదిరింపులకు పాల్పడ్డారు. తీవ్ర భయంతో ఉన్న వృద్ధురాలు వారి మాటలు నమ్మి 3 విడతలుగా తన బ్యాంక్ ఎకౌంట్ లోని మొత్తం 1.43 కోట్ల రూపాయలను ఆర్. టి. జి. ఎస్ ద్వారా వారు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశారు. ఆ తర్వాత ఆస్తులు కూడా అమ్మి నగదు జమ చేయాలని వారు డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చింది.వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా డీస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, "పోలీసులు, కోర్టు, సిబిఐ పేరుతో ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే నమ్మొద్దు. వెంటనే



1930 సైబర్ క్రైం హెల్ప్‌లైన్ కు సమాచారం ఇవ్వండి" అని ప్రజలకు సూచించారు.

# యాడికిలో ఉద్రిక్తత

## -వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్షకు టీడీపీ పోటీ, రంగంలోకి దిగిన పోలీసులు

**యాడికి ఆగస్టు 06, నేటి శుభోదయ :** మండల కేంద్రంలో డీఎస్సీ నిర్వహణ మరియు నియామకాలలో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష తీవ్ర ఉద్రిక్తతల నడుమ సాగింది. కార్యక్రమం ప్రారంభం నుంచే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.అయితే, వీరికి పోటీగా తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున అక్కడకు చేరుకోవడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఇరువర్గాల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం నెలకొనడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేయడానికి ప్రయత్నించారు. ఇరు పక్షాలను నిలవరించేందుకు పోలీసులు కష్టపడాల్సి వచ్చింది.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. పోలీసులు అధికార పక్షానికి వత్తాసు పలుకుతున్నారని



మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా తాము చేస్తున్న రిలే నిరాహార దీక్షను భగ్నం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతరం శాంతిభద్రతల దృష

# కోరుకొండలో 'కంబాల' బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 విజయవంతం....!






**కోరుకొండ,, ఆగస్టు : 06, నేటి శుభోదయ :** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం, జంబూపట్నం గ్రామం, శ్రీరాజా ఫంక్షన్ హాల్ లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ–1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంగారు వరలక్ష్మి కానుక సీజన్–4 లక్కీడ్రా కార్యక్రమం విజయవంతమైయింది. తొలిత ఈ కార్యక్రమానికి విచ్చేసిన కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవిగంగారత్నం దంపతులకు అర్చకులు పూర్ణ కలశం, పూలమాలలతో ఘన స్వాగతం పలికి, వేదమంత్రాలతో ఆశీర్వాదాలు అందించారు. కంబాల శ్రీనివాసరావు దంపతులు వరలక్ష్మి దేవికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వాలన చేసి, జాతీయ గీతాన్ని ఆలపించి, లక్కీడ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నాయకులు కంబాల శ్రీనివాసరావు, దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో, శ్రావణమాసంలో మహిళలు ఎంతో సంతోషంగా వరలక్ష్మి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన రావడంతో, ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కానుక సీజన్ –4 ప్రారంభించమన్నారు. గత నెల 11 తేదీ నుంచి ఇప్పటివరకు పలు గ్రామాలల్లో సుమారు 50 వేలు పట్టు చీరలను మహిళలకు ఉచితంగా పంపిణీ చేశానన్నారు. మహిళలు ఎంతో శక్తివంతులని, కుటుంబాన్ని సమర్ధవంతంగా నడపగలిగే సామర్థ్యం వారికే ఉందన్నారు. అందుకే మహిళలకు ఇన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. మన దేశం విశ్వగురువు అని, మన సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవన్నారు. ఆలయాలపై హిందువులు పై జరుగుతున్న దాడులను చూసి, హైందవ ధర్మాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో రామసేన సంస్థను స్థాపించి, ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. అలాగే ఏ ఆధారం లేని వికలాంగులు, వృద్ధులు, మహిళలు 250 మందికి ప్రతి నెల ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నానని పేర్కొన్నారు. మూడు నియోజకవర్గాల్లో కోట్లాది రూపాలు ఖర్చు చేసి 18 రకాల సేవలను నిర్వహిస్తున్నానని అన్నారు. అనంతరం లక్కీడ్రా నిర్వహించి, డ్రాలో గెలిపోందిన 103 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు, దంపతులు బంగారు వరలక్ష్మి రూపులు, పట్టుచీరలను ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే లక్కీడ్రాలో రూపులు రాని 600 మంది మహిళలకు పట్టు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయండి.



**అనంత పురం ఆగస్టు 06 , నేటి శుభోదయ**

ఈ నెల 9 వ తేదీన జాతీయ మహాసభ ఒంగోలు పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (యం ఆర్ పి యస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ మందా కృష్ణ మాదిగ హాజరవుతారని ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎల్లప్ప గారి గంగాధర్ ప్రకటనలో పేర్కొన్నారు. మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ, రాష్ట్ర నాయకత్వం అతీతులుగా హాజరవుతారని తెలిపారు, ఈ సభ ద్వారా మాదిగ ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేయడం, అలాగే మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడడం,మాదిగ ప్రజలను అన్ని సామాజిక రుగ్మతలు పట్ల చైతన్య పరచడం ,మాదిగ విద్యార్థుల కు విద్యా పట్ల అవగాహన కల్పించడం వంటి అంశాలు మరింత మెరుగ్గా చేయడానికి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత ఆశయాలు తో కూడిన ఈ మహాసభ విజయవంతం కోసం అనంతపురము ఉమ్మడి జిల్లా నుండి మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గుడివాడ వైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా...

## - మంత్రి టీజీ భరత్ పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ, ఆగష్టు 6 నేటి శుభోదయ :** గుడివాడ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మంత్రి టీజీ భరత్ పుట్టినరోజు వేడుకలు గుడివాడలో ఘనంగా జరిగాయి. బంటుమిల్లి రోడ్డులో ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, మరియు గుడివాడ వైశ్య సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు, యువత పాల్గొన్నారు. ముందుగా పుట్టిన రోజు కేక్ కట్ చేసిన నాయకులు హ్యాపీ బర్త్ డే భరత్" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రద్దీగా ఉండే బంటుమిల్లి రోడ్డులో కార్మికులకు, వాహనదారులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గోకవరపు సునీల్ మాట్లాడుతూ, "మంత్రి టీజీ భరత్ వైశ్య సామాజిక వర్గానికి దక్కిన గొప్ప నాయకుడన్నారు.యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించడంలో ఆయన పాత్ర కీలకమన్నారు.పదిమందికి మంచి చేసే భరత్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. వైశ్య సంఘాలన్నీ ఐక్యంగా ఆయనకు అండగా ఉంటామని" తెలిపారు.పుట్టినరోజు వేడుకల్లో గుడివాడ వైశ్య సంఘం అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, తాడిపర్తి సురేష్, ఆర్యవైశ్య కళ్యాణమండిర అధ్యక్షులు పోకూరి మోహనరావు, సంఘ నాయకులు తుంపూడి సాంబశివరావు, బెజవాడ బాజేశ్వరరావు, కూరల్లో శ్యామ్, సముద్రాల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.ద్రులు రమణ, సూర్య మణి, సోదరుడు సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత భవిష్యత్తుతో రాజకీయాలు ఆపాలి



**మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ ఆగస్టు 06 , నేటి శుభోదయ :** మాచర్ల నియోజకవర్గం, మాచర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ, ఎపి జెన్ జెడ్ వార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.అనంతరం రామాకృష్ణా రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి..!అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..!నిరుద్యోగ యువత భవిష్యత్తుతో రాజకీయాలు ఆడటం వెంటనే ఆపాలి..!డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ చేపట్టాలని, అలాగే విద్యాశాఖకు ఏమాత్రం అర్హత లేని మంత్రి నారా లోకేష్ ఈ అక్రమాలకు పూర్తి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలో నిమ్మరసం తాగి తొలి రోజు రిలే నిరాహార దీక్షను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిజంలో డిప్లొమా కోర్సు

- **డిగ్రీ పూర్తయిన వారికి తక్కువ ఫీజు తో జర్నలిజం**
- **సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్**



**విజయవాడ, ఆగస్టు 06 , నేటి శుభోదయ :** అతి తక్కువ ఫీజు తో "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" చేసే మంచి అవకాశాన్ని సి.ఆర్. మీడియా అకాడమీ అందిస్తోందని ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోర్సు ప్రత్యేకంగా వర్కింగ్ జర్నలిస్టులకోసం ఉద్దేశించినదైనా,, జర్నలిజం వృత్తిలో అభిరుచి కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన సాధారణ అభ్యర్థులు కూడా ఈ డిప్లమా కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆప్రకటలో ఆయన తెలిపారు. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యాలకు అనుగుణంగా ఈ కోర్సును రూపొందించామన్నారు.జర్నలిస్టులకు వృత్తిపరమైన విద్యార్హత ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ ప్రొఫెసర్, ప్రస్తుత ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన ప్రొ. డి.వి.ఆర్.మూర్తి ఆధ్వర్యంలోని వివిధ యూనివర్సిటీల జర్నలిజం డిపార్టుమెంట్ ప్రొఫెసర్ లతో కూడిన "బోర్డు ఆఫ్ స్టడీస్" ఈ డిప్లొమా కోర్సును రూపొందించిందని ఆయన తెలిపారు. ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా ల న్యూస్ చానెళ్లకు, పత్రికలకు ఉన్నత ప్రమాణాలతో పనిచేయ గలిగిన సామర్థ్యం ఈ కోర్సును నేర్చుకోవడంద్వారా అభ్యర్థులు పొందగలరన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రిటైర్డ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొఫెసర్ పి. బాబీ వర్ధన్ "కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తారన్నారు. అదే విధంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొ. కె. జోతిర్మయి యూనివర్సిటీ తరపున కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారన్నారు. ఈ కోర్సు కాల వ్యవధి 6 నెలలని ఆయన తెలిపారు. ఎంపిక చేసిన రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ జర్నలిస్టులు చే ;క్లాసులు నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం గం. 8 నుంచి 9 వరకు, 9 నుంచి 10 వరకు రెండు క్లాసులు జరుగుతాయన్నారు. ఆన్ లైన్ (కరెస్పాండెన్సు) విధానంలో ఈ క్లాసులు నిర్వహిస్తామన్నారు. కోర్సు పూర్తి అవుతున్న సమయంలో ప్రతి అభ్యర్థి కోర్సు డైరక్టర్ ఆధ్వర్యంలో అస్సెన్ మెంట్స్ రాయాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కులకు అస్సెన్మెంట్ మార్కులు కలిపి తుది ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెల్లడిస్తుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నాగార్జున యూనివర్సిటీ డిప్లొమా సర్టిఫికెట్ జారీ చేస్తుందన్నారు. ఇందుకోసం మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు.వర్కింగ్ జర్నలిస్టులు డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు లో తమ వివరాలు నింపి ఇంటర్ మీడియట్ సర్టిఫికెట్, అక్రిడిటేషన్ కార్డు లేదా ఐ.డి.కార్డు లేదా సర్వీసు ధ్రువీకరణ పత్రం జెరాక్స్ కాపీ లను సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2000/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి అప్లికేషనలను పంపుకోవాలని ఆయన సూచించారు. జర్నలిజం పై అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులు దరఖాస్తు తో డిగ్రీ సర్టిఫికేట్, సెక్రెటరీ సి.ఆర్.మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2500/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి పంపుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు https://drive.google.com/file/d/1ajW2Oaw5pKw-E9zCG1IVRDMNTsmO tBK/view?usp=sharing లింక్ ను క్లిక్ చేసి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు కూడా ఈ లింక్ లో పొందుపరచామన్నారు. దరఖాస్తులను దిగువ చిరునామాకు పంపుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ, 40-6/4-8, 4 వ అంతస్తు, రెవెన్యూ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ. 520 010; దరఖాస్తులు పంపేందుకు చివరి తేదీ ఈ నెల (ఆగస్టు) 20 వ తేదీ అని ఆయన తెలిపారు., సెప్టెంబర్ మొదటివారం నుంచి క్లాసులు ప్రారంభ మౌతాయన్నారు.

# దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0.




**మాచర్ల, ఆగస్టు 06, నేటి శుభోదయ :** మధ్యవర్తిత్వం ద్వారా సమయాన్ని, డబ్బుని ఆదాసేసుకుని ప్రశాంతమైన జీవనం కొనసాగించాలని మాచర్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గౌష్ భాషా అన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం 3.o లో భాగంగా గురువారం దుర్గి మండలం దుర్గిగ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గౌస్ బాషా ప్రసంగిస్తూ చిన్న చిన్న సమస్యలకు గొడవలు పెట్టుకుని కక్షలు, కార్పన్యాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకుండా మధ్య వర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. మండల న్యాయ సేవ కమిటీ సభ్యులు, పలనాడు జిల్లా దిశా కమిటీ మెంబర్ మరియు శ్రీరామ కృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మీరు గొడవలు పెట్టుకోకుండా నైతిక, ఆధ్యాత్మిక విలువలతో మెలగాలని మీరు గొడవలు పెట్టుకుని ఆ గొడవలు మీ తల్లిదండ్రుల దగ్గరకు తీసుకెళ్లి వాటిని పెద్దవి చేసి పోలీస్ స్టేషన్కు, కోర్టులకు తిరగటం చాలా ఇబ్బంది కలిగించే విషయమని ఆయన అన్నారు. అంతేకాకుండా మీరు ఇక్కడ జరిగినటువంటి మధ్యవర్తిత్వం కార్యక్రమాన్ని మీ ఇంట్లోని పెద్దలకు చెప్పి పోలీస్ స్టేషన్కు, కోర్టులకు వెళితే వచ్చేటువంటి ఇబ్బందులు వారికి తెలియజేసి మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని గోవిందరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ .వెంకట హనుమంతరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు మండల న్యాయ సేవా కమిటీ సభ్యులతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి స్టేట్ బ్యాంకు వరకు ర్యాలీగా పాలొని గ్రామంలోని ప్రజలకు మధ్యవర్తత్వంపై అవగాహన పెంచేలా కరపత్రాలు పంపిణీ చేశారు.

# విశాఖపట్నంలో "బ్యాంకు మోసాలు మరియు సైబర్ సంబంధిత మోసాలు" అంశంపై ఘనంగా ఒక రోజు శిక్షణా కార్యక్రమం

**విశాఖపట్నం, ఆగస్టు 06, నేటి శుభోదయ :** డాక్టర్ ఏ. రవిశంకర్, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ), ఆంధ్రప్రదేశ్, మంగళగిరి వారి మార్గదర్శకత్వంలో మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్. శ్రీధర్ ఐపీఎస్, ఆదేశాలతో అదనపు పోలీసు సూపరింటెండెంట్ అండ్ ప్రాంతీయ అధికారి డా. జి. ప్రేమ్‌కాజల్ ఆధ్వర్యంలో, గురువారం (06.08.2026) సీఐడీ ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నంలో "బ్యాంకు మోసాలు మరియు సైబర్ సంబంధిత మోసాలు" అంశంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ నిపుణులు వనరుల వ్యక్తులుగా (రిసోర్స్ పర్సన్స్ ) పాల్గొని, పాల్గొన్న అధికారులు మరియు సిబ్బందికి బ్యాంకు మోసాలు, సైబర్ నేరాలు, చట్టపరమైన అంశాలపై విలువైన అవగాహన కల్పించారు.

వనరుల వ్యక్తులు మరియు అంశాలు:

వి. నరసింహారావు, సైబర్ నిపుణులు అంశం: సైబర్ సంబంధిత నేరాలు మరియు మోసాలు.చి. వి. సూర్యప్రకాశ్, చీఫ్ మేనేజర్, ఎస్బీఐ ఎల్‌హెచ్‌ఓ, విజయనగరం అంశం: బ్యాంకు మోసాలు మరియు వాటి దర్యాప్తు.పి. రామకృష్ణ, మాజీ సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

అంశం:

బ్యాంకు మోసాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలు మరియు నూతన క్రిమినల్ చట్టాలు.శిక్షణ సందర్భంగా బ్యాంకు మోసాలు, సైబర్ నేరాల నివారణ, దర్యాప్తు పద్ధతులు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, అలాగే నూతన క్రిమినల్ చట్టాల అమలుకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడింది.ఈ శిక్షణా కార్యక్రమానికి సీఐడీ ప్రాంతీయ కార్యాలయం,



విశాఖపట్నానికి చెందిన డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది హాజరై శిక్షణ పొందారు, ఇంటరాక్టివ్ సెషన్లలో చురుగ్గా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పాల్గొన్న అధికారులు, సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం లభించింది.

# మెగా డీఎస్సీపై ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధం

- **అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు.**
- **మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పై నోరు జారితే చూస్తూ ఊరుకోం**
- **బొండా ఉమా**



**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** మెగా డీఎస్సీపై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు.నడి రోడ్డుపై టెంట్లు వేసి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం సృష్టిస్తూ ధర్నాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, ఆందోళనలు చట్టబద్ధంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రదేశాల్లోనే నిర్వహించాలని సూచించారు.మంత్రి నారా లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసత్య ప్రచారం చేసినా సహించబోమన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగానే సమాధానం ఇస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి లోకేష్ నాయకత్వంలో దాదాపు 18 వేల మంది ఉపాధ్యాయుల నియామకాలను మెగా డీఎస్సీ ద్వారా పారదర్శకంగా పూర్తి చేశామని తెలిపారు. అర్హత, ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పించి యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని ఉమా పేర్కొన్నారు.మెగా డీఎస్సీ నియామకాలలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న వైసీపీ నాయకులు తమ ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని ఉమా సవాల్ విసిరారు. తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో అయినా, అసెంబ్లీలో అయినా, టెలివిజన్ స్టూడియోలో అయినా, అవసరమైతే ఆన్‌లైన్‌లో అయినా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. మంత్రి లోకేష్ కూడా ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.విజయవాడ సెంట్రల్ లో అనుమతులు లేకుండా అత్యంత రద్దీ ప్రాంతంలో ధర్నాలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పేరుతో చట్టాన్ని ఉల్లంఘించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించడం, ఉద్రిక్త పరిస్థితులు సృష్టించడం సమర్థనీయం కాదన్నారు.అనుమతులు లేకుండా నిర్వహించే ఆందోళనలపై పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరిన ఆయన, ప్రజాస్వామ్యబద్ధంగా ఏ అంశంపైనైనా చర్చించేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అసత్య ప్రచారాలు, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలకు బదులుగా వాస్తవాలు, ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని వైసీపీ నాయకులకు ఉమా సూచించారు.

# ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టేలా రెవెన్యూ, పోలీస్ వ్యవస్థ పనిచేయాలి..

**- పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు.**

**విశాఖపట్నం, ఆగస్టు 06, నేటి శుభోదయ :** విశాఖ పెందుర్తి నియోజకవర్గంలో ఎక్కడైనా ప్రభుత్వభూమి ఆక్రమణకు గురైతే ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుట్టేలా రెవెన్యూ అధికారులు, పోలీసులు కలిసి పనిచేయాలని జనసేన విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అద్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేశ్ బాబు ఉద్బోధించారు. జీవిఎంసీ 94వ వార్డు, వెంకటసాయినగర్ సర్వే నెంబరు 75లో ప్రభుత్వభూమిని ఆక్రమించి పెద్దఎత్తున నిర్మాణాలు జరుగుతున్నాయంటూ, అందులో కూటమి నాయకుల ప్రమేయం ఉందంటూ మీడియాలో ప్రచురితమైన కథనాలపై ఎమ్మెల్యే రమేశ్ బాబు తీవ్రంగా స్పందించారు.గురువారం 06.08.26తేదీన పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంప్ కార్యాలయంలో పంచకర్ల రమేశ్ బాబు,మీడియా సమక్షంలోనే తహశీల్దార్ వెంకట అప్పారావుకు ఫోను చేసి ఈ సమస్యను వివరించారు. సాయింత్రానికల్లా దీనిపై సమగ్ర నివేదిక తనకు అందించాలని





సూచించారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వభూమికి కాపలాదారుగా ఉంటానని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసానని, ఐదేళ్ల తన పదవీకాలంలో ప్రభుత్వభూములు కబ్జాకు గురి కాకుండా కాపాడుతానని పునరుద్ఘాటించారు. ఈ విషయంలో పార్టీలు,వర్గాలకు అతీతంగా రెవెన్యూ, పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ఆక్రమణకు సంభందించి ఎవరైనా సమాచారందిస్తే తక్షణం స్పందించి సంభందిత అధికారులను పురమాయించి ఆక్రమణలను అడ్డుకుంటామని తెలిపారు. ప్రభుత్వభూములను కాపాడటంలో తరతమ భేదం ఉండదని స్పష్టం చేసారు. ముఖ్యంగా కూటమి నాయకులపై వస్తున్న ఆరోపణలు తనను కలచివేస్తున్నాయని, ఇలాంటి వార్తల పట్ల కూటమి నాయకులు బాద్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆక్రమణలు, అక్రమనిర్మాణాల పట్ల కూటమి ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా తనకు చెడ్డపేరు తీసుకురావద్దని ఈ సందర్భంగా ఎన్డీఏ నాయకులకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు సూచించారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే క్లెయిమ్స్ అబ్జెక్షన్లు సంబంధిత ఎఈఆర్ఓ, ఈఆర్ఓలకు ఫైల్ చేయవచ్చు..



**అనంతపురం, ఆగష్టు 6, నేటి శుభోదయ :** సర్ sir 2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి ప్రదర్శించబడిన నేపథ్యంలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కొరకు ఆగస్టు నెల 30 వరకు అవకాశం ఉందని, సదరు ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే క్లెయిమ్స్ అబ్జెక్షన్లు సంబంధిత ఎఈఆర్ఓ, ఈఆర్ఓ లకు ఫైల్ చేయవచ్చని, నోటీస్ లను రెండు మూడు రోజుల్లో పంపిణీ చేసి హియరింగ్ ప్రక్రియ త్వరిత గతిన నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు.గురువారం సంబంధిత ఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈఆర్ఓలు క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ పై, జెనరేట్ అయిన నోటీసులు వెంటనే పంపిణీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న నోటీసులన్నింటినీ జెనరేట్ కాని వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. నోటీసుల డెలివరీ పనిని వచ్చే 2–3 రోజుల్లో తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రతి రోజు కనీసం 1 లక్ష నోటీసులు డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిఎల్ఓల సహకారంతో ఫోన్ నంబర్లు, వివరాలు ఆధారంగా సమర్థవంతంగా పంపిణీ చేయాలని తెలిపారు. నోటీసుల డెలివరీ అనంతరం హియరింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించి, కేసులను సమాంతరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యాచరణపై ప్రతి రోజు ఉదయం 9 గంటలకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందరు ఈఆర్ఓలు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దేశిత కాలవ్యవధిలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి ఈఆర్ఓకి సుమారు ఐదు నుండి ఆరు మంది ఎఈఆర్ఓలను అదనంగా ఎన్నికల కమిషన్ కేటాయించిందని తెలిపారు. దీంతో మొత్తం సుమారు 10 మంది ఈఆర్ఓలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లాలో మొత్తం 3,83,391 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,64,640 నోటీసులు జనరేట్ అయ్యాయనీ, ఇంకా 1,16,381 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయనీ, ఎక్కువ నోటీస్ లు జనరేషన్ పెండింగ్ ఉన్నవి రెండు నియోజకవర్గాలు — తాడిపత్రి అనంతపురం అర్బన్ అని, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ నోటీసులన్నిటినీ ఇవాళే పూర్తి చేయాలని, జనరేట్ చేసిన నోటీసుల్లో డెలివరీ అయినవి చాలా తక్కువగా ఉన్నాయనీ, 3 లక్షల పైచిలుకు నోటీసులు వచ్చే 2–3 రోజుల్లో తప్పనిసరిగా డెలివర్ కావాలనీ, రోజుకు కనీసం 1 లక్ష నోటీసులు డెలివరీ అయ్యేలా లక్ష్యంగా పెట్టుకోవాలనీ అన్నారు. ఇది ఒక సుదీర్ఘ ప్రక్రియ అని, నోటీసు డెలివరీ అయిన తర్వాత బి ఎల్ ఓ ఆ డెలివరీ ఫోటోను, అవసరమైన రికార్డులను తీసుకోవాలన్నారు. నోటీస్ డెలివరీ జరిగిన తర్వాత 7 రోజుల వ్యవధి ఉండేలా హియరింగ్ తేదీ పెట్టాల్సి ఉంటుందన్నారు. సాధారణంగా నోటీసు డెలివరీ చేసినప్పుడే ఈఆర్ఓ లేదా ఎఈ ఆర్ఓలు హియరింగ్ తేదీ ఫిక్స్ చేస్తారనీ, దాని ఆధారంగా వెంటనే హియరింగ్స్ ప్రారంభించి, కేసులు క్లోజ్ చేయాల్సి ఉంటుందని, ఇలా ముందుగానే మొదలుపెడితే మంచిదన్నారు. సదరు సమాచారం, ఫోటోలు, సంబంధిత పత్రాలు అన్నీ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఈఆర్ఓలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది

### - పెనమలూరు మండల పార్టీ అధ్యక్షుడు కోయ ఆనందప్రసాద్



**పెనమలూరు, ఆగష్టు 6, నేటి శుభోదయ :**
కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూనే,వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార చర్యలు ప్రారంభిస్తున్నామని మండల పార్టీ అధ్యక్షుడు కోయ ఆనందప్రసాద్ అన్నారు. గురువారం పెనమలూరు మండలం చోడవరం గ్రామంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశాల మేరకు ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల మధ్యకే వెళ్లి జవాబుదారీ తనంతో పనిచేస్తుంటే, గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను గాలికొదిలేసిందని విమర్శించారు.ప్రతి ఇంటి వద్ద ప్రజలు ఒకే మాట చెబుతున్నారని"అభివృద్ధి అంటే చంద్రబాబు నమ్మకమైన పాలన అంటే కూటమి ప్రభుత్వం" అని ప్రజలే స్వచ్ఛందంగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల అంశాన్ని ఇప్పటికే మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే నిధులు విడుదల చేసి మరింత వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు.సూపర్ సిక్స్ హామీల అమలుతో రాష్ట్రంలో సంక్షేమానికి కొత్త దిశ లభించిందని పేర్కొన్నారు, తల్లికి వందనం,రైతు భరోసా,అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని,ఈ విషయాన్ని ప్రజలే ఇంటింటా చెబుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అభివృద్ధికి ఓటు వేయాలా వైసీపీ వైఫల్యాలకు మళ్లీ అవకాశం ఇవ్వాలా అన్న నిర్ణయం తీసుకునే ఎన్నికలని పేర్కొన్నారు,అభివృద్ధి,పారదర్శక పాలన,ప్రజా సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోయ ఆనంద ప్రసాద్ కలపాల శ్రీధర్ దొండపాటి సురేష్ చోడవరపు నాగేశ్వరావు గవిరినేని యామిని కూ టమి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు..!





**దుర్గి, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గం పరిధిలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు పడుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు. గురువారం మండల పరిధిలోని జంగమహేశ్వరపాడు,కాకిరాల, మించాలపాడు గ్రామాల్లో కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం,ప్రతి ఇంటికీ మీ జూలకంటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేపట్టారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు,ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లింగ బ్రహ్మయ్య, జానకిరామయ్య, మాగులూరి నారయ్య, సింగు నాగేశ్వరరావు, యాగంటి నరేష్, విజయ్, కంఠం బ్రహ్మయ్య, పాశం కొండ, ఆవులు జల్లయ్య, గుమ్మ ఆంజనేయులు, గుమ్మ వెంకటేశ్వర్లు, పాశం అంజి, ఆవుల కొండ తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో ఘనంగా స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్రావు 73 వ జయంతి వేడుకలు..!



**కోరుకొండ, ఆగష్టు 6, నేటి శుభోదయ :**
మాజీ మంత్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్రావు 73వ జయంతి వేడుకలు గురువారం రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన కోరుకొండలోని అల్లూరు సీతారామరాజు జంక్షన్ వద్ద స్వర్గీయ రామ్మోహన్ రావు చిత్రపటాన్ని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్రావు పదవీకాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నీరుకొండ బాబ్జి, నేతుల చిన్ని, పసుపులేటి బుల్లియనాయుడు, శిరీష, ఐల రామకృష్ణ, ముసిడిపల్లి రామ్మోహన్ రావు, దాసరి ఏసు, నాగా సత్తిబాబు, జాజుల శ్రీను, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార నాణ్యతను మెరుగుపరచాలి



**అనంతపురం, ఆగష్టు 6, నేటి శుభోదయ :**
తహసీల్దార్ కార్యాలయం ద్వారా అర్జీల సమస్యల పరిష్కారంలో నాణ్యతను మరింత మెరుగుపరచాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. గురువారం ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ఫైళ్లు, మ్యుటేషన్ ఫైళ్లు మరియు ఎఫ్ లైన్ పిటిషన్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ ప్రేమంతకుమార్, తహసీలార్, తదితరులు పాలొన్నారు.పి.యలేరు గ్రామంలో రీసర్వే పనులను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ :అంతకుముందు ఆత్మకూరు మండలం పి.యలేరు గ్రామంలో రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో గ్రౌండ్ ట్రూ థింగ్ పనులను పరిశీలన చేశారు. గ్రౌండ్ ట్రూ థింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను జెసి ఆదేశించారు.

## నేడు 'గాడాల'లో శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ తల్లి బోనాల వేడుక..!



**కోరుకొండ, ఆగష్టు 6, నేటి శుభోదయ :**
కోరుకొండ మండలం గాడాల గ్రామం పరిసరాల్లో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ అమ్మ వారి 'బోణాల వేడుకలు' శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు కొండపల్లి దుర్గారావు తెలిపారు.ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని శాకాంబరి అలంకరణ చేయను న్నట్లు ఆయన తెలిపారు అమ్మ వారికి సారె సమ ర్పణ, 700 ముత్తయిదువులకు ఒడి బియ్యం, పసుపు కుంకుమ , జాకెట్లు, గాజులు అందజేస్తామన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ జన విభాగంరాష్ట్ర అధ్యక్షుడు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కం పూడి రాజా , డాక్టర్ రాజశ్రీ దంపతులు, అమలాపురం పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో .భక్తులంతా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దుర్గారావు విజ్ఞప్తి చేసారు.

## కోర్టు భవనాల ప్రాంగణంలోకక్షిదారులకు మీడియేషన్ఫర్ నేషన్ అనే నినాదంతో

### మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు, కౌంటర్ ఏర్పాటు



**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** మీడియేషన్ సెంటర్ మండల న్యాయ సేవాధికార కమిటీ విజయవాడ వారి ఆధ్వర్యంలో గురువారం కోర్టు భవనాల ప్రాంగణంలో కక్షిదారులకు మీడియేషన్ ఫర్ నేషన్ అనే నినాదంతో మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు, కౌంటర్ ను ఏర్పాటు చేసారు. ఈ సదస్సు లో యం. సునీల్ కుమార్ కోఆర్డినేటర్, రెండవ అదనపు జిల్లా జడ్జి విజయవాడ, శ్రీమతి ఎల్. తేజోవతి 3వ అదనపు జిల్లా జడ్జి, కె. సీతారామకృష్ణ స్పెషల్ జడ్జి ఫర్ సీబీఐ కేసెస్, జి. భూపాల్ రెడ్డి స్పెషల్ జడ్జి ఫర్ కమర్షియల్ డిస్ప్యూట్స్, విజయవాడ వారు మాట్లాడుతూ మధ్యవర్తి ఏం చేస్తారుమధ్యవర్తి నిష్పక్షపాత తటస్థ వ్యక్తి. ఇరు పక్షాల మధ్య సంభాషణను నిర్వహిస్తారని,ఇరు పక్షాల మధ్య సమాచారం ఇచ్చి పుచ్చుకోవడానికి మార్గాన్ని కల్పిస్తారని, అంగీకారానికి రావడానికి వున్న అవరోధాలను గుర్తిస్తారని,ఇరు పక్షాల యొక్క ప్రయోజనాలు గుర్తిస్తారని,అంగీకార పరిష్కార నియమాలను తయారుచేస్తారని తెలిపారు. అలాగే మధ్యవర్తిత్వ ప్రయోజనాలుగురించి మాట్లాడుతూ మధ్యవర్తిత్వము త్వరితంగా ప్రయోజనం సమకూరుతుందని,ఖర్చులు లేనటువంటిదని,సామరస్యపూర్వక పరిష్కారం లభిస్తుందని, కొత్త పరిష్కారాలను, నివారణ మార్గాలను అందిస్తుందని,మధ్యవర్తిత్వ ప్రక్రియ రహస్యంగా ఉంచబడుతుందని, ఏ రకమయిన ఆంక్షలు లేవని,కక్షిదారులే నిర్ణయ కర్తలని,మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమైన వ్యాజ్యాలలో, న్యాయ స్థానానికి చెల్లించిన రుసుము, సెక్షన్లు 66 (ఎ) ఆంధ్రప్రదేశ్ న్యాయ స్థానాల రుసుముల చట్టం క్రింద, తిరిగి చెల్లించబడుతుందనితెలియజేసారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణుబోట్ల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి వి.జి.కిరణ్, గౌరవ న్యాయమూర్తులు, ప్యానల్ లాయర్ పగిడిపల్లి రాము, ట్రైనిడ్ మీడియేటర్లు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణకు ఖాళీ స్థలాల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్



**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి కాకుండా, డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలకు అనుగుణంగా ప్రజారోగ్య విభాగం అధికారులు నగరవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గత వారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో నగరంలోని అన్ని వార్డుల్లో ఉన్న ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారం, నిర్మాణ వ్యర్థాలు, పొదలు, మురుగును తొలగించడంతో పాటు నిల్వ ఉన్న నీటిని తొలగించే చర్యలు చేపట్టారు.పరిశీలనలో భాగంగా ఖాళీ స్థలాల యజమానులు గుర్తించిన చోట వారికి నోటీసులు జారీ చేసి, తమ స్థలాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త పేరుకుపోకుండా, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఆరు జేసీబీలు, పారిశుధ్య కార్మికులు, ప్రజారోగ్య సిబ్బంది సమన్వయంతో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు. దోమల ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా శుభ్రపరిచారు. ఖాళీ స్థలాల పరిసర ప్రాంతాల ప్రజలకు అక్కడ చెత్త, వ్యర్థాలు వేయకుండా ఉండాలని అధికారులు అవగాహన కల్పించారు. ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయడం వల్ల దోమలు విస్తృతంగా వృద్ధి చెంది, వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా తమ కుటుంబంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని సూచించారు.

## అనంతపురంలో జాతీయ హార్టికల్చర్ సంస్థలు ఏర్పాటు చేయాలి

### - కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి

**అనంతపురం, ఆగస్టు 6, నేటి శుభోదయ :**
అనంతపురం జిల్లాను దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ & రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వినతిపత్రం సమర్పించారు.అనంత పురం జిల్లాలో జాతీయ స్థాయి హార్టికల్చర్ సంస్థలు, పరిశోధన కేంద్రాలు, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అనంతపురం జిల్లా ప్రస్తుతం "ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్"గా పేరుగాంచిందన్నారు. జిల్లాలో సుమారు 1,21,761 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతుండగా, ఏటా 32.63 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. అరటి, దానిమ్మ, బత్తాయి, నారింజ, బొప్పాయి, జామ, సపోటా వంటి పండ్ల ఉత్పత్తిలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని కేంద్ర మంత్రి కి వివరించారు. వరుస కరువుల కారణంగా వేరుశెనగ సాగు తగ్గినప్పటికీ రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లి తమ ఆదాయాన్ని పెంచుకున్నారని పేర్కొన్నారు.అనంతపురం రైతులు ప్రస్తుతం 26 రకాల పండ్ల పంటలు, 29 రకాల కూరగాయలు, 8 రకాల సుగంధ ద్రవ్యాలు, 7 రకాల తోటల పంటలు, 10 రకాల పూల పంటలు, 5 రకాల ఔషధ మొక్కలు సాగు చేస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా అవకాడో, లీచీ, మకాడామియా, నాన్-చిల్లింగ్ ఆపిల్ వంటి విదేశీ పంటలను కూడా విజయవంతంగా సాగు చేస్తూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతను స్వీకరిస్తున్నారని



చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రాయలసీమ హార్టికల్చర్ హబ్ కార్యక్రమం ద్వారా వచ్చే మూడు సంవత్సరాల్లో అనంతపురం జిల్లాలో మరో 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు విస్తరించనుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.40,000 కోట్లతో పాటు కేంద్రం నుంచి రూ.60,000 కోట్ల సహకారం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా కేంద్ర ప్రభుత్వం అనంతపురంలో నాలుగు కీలక సంస్థలను ఏర్పాటు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**మాచర్ల, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
ప్రస్తుతం నెలకొని ఉన్నటువంటి ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని పంటల సాగు చేసుకోవాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ తెలియజేశారు. పల్నాడు జిల్లాలోని మాచర్ల మండలం రాయవరం గ్రామంలో సాగవుతున్నటు వంటి ప్రత్తి పంట అలాగే మిగతా పంటల ను వారు పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ ఆగస్టులో కురిసేటువంటి వర్షాలు ప్రత్తి పంటను నిలదొక్కుకునేలా ఉంచుతాయని కాబట్టి ప్రత్తి పంట ఈ ఖరీఫ్ కాలంలో ప్రత్తి పంట మంచిగా ఉండే అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం ప్రత్తి పంట బెట్టకు గురవుతున్నటువంటి ఈ పరిస్థితుల్లో రైతులు ఒక శాతం మల్టీ కే లేదా 19: 19: 19 నీటిలో కరిగే ఎరువును ఐదు రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారి చేసినట్లయితే బెట్ట పరిస్థితులను తట్టుకుంటుందని తెలియజేశారు. అలాగే మహారాష్ట్ర కర్ణాటకలో కురిసే వర్షాలకు శ్రీశైలం సాగర్ డ్యాములకు నీరు రావడం ద్వారా ఆరుతడి పంటలకు నీరు వచ్చే అవకాశం ఉంది కాబట్టి రైతులు నిరుత్సాహపడకుండా వరికి బదులు ఆరుతడి పంట లైన కంది పెసర, మినుము, చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఉన్నటువంటి నీటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే ఈ ఖరీఫ్ లో మిర్చి సాగు కూడా ఆశాజనకంగా ఉంటుందని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ జి రామచంద్ర రావు, వ్యవసాయ పరిశోధన సహ సంచాలకులు లామ్ ఫారం డాక్టర్ ఎన్ వి ఎస్ ఎస్ దుర్గాప్రసాద్ ప్రధాన శాస్త్రవేత్త (మొక్కజొన్న) డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ సాంబ శివరావు, పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎమ్ . నగేష్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మాచర్ల, జగదీశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారి డి. పాప కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు యం. మార్కండేయులు, బి. చౌదర్ రెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది యం.శివా నాయక్, వి.మీనాబాయి మరియు రాయవరం గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు వెళ్లగొట్టారు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
వైసీపీ పాలనలో రాష్ట్రానికి రావాల్సిన అనేక పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి సుమారు రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఆమడగూరు మండలంలోని జౌకలకొత్తపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పుట్టపర్తి నియోజకవర్గానికి రూ.1.51 లక్షల కోట్ల విలువైన భారీ పరిశ్రమలు మంజూరయ్యాయని, వాటి ద్వారా వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు భూ హక్కులను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాలలో అందుతున్న విద్యాభ్యాసం, విద్యా ప్రగతి, నాణ్యమైన భోజనం , పౌష్టికాహారంపై విద్యార్థులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేలా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకుని వారికి ప్రోత్సాహకరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నోటు పుస్తకాలను విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ చైర్మన్ స్వప్న పార్వతమ్మ, డైరెక్టర్ కాలే నాయక్ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,జయచంద్ర మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , ఇన్చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ శకుంతల ,ఇతర శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉపాధ్యాయులు సుధీర్ పుల్లారెడ్డి , వెంకటరమణ నాయక్ , లలిత ,దివాకర్ రెడ్డి,మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కందుకూరు పల్లిలో టిడిపి సీనియర్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి...తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు టీడీపీ మాజీ కన్వీనర్ సుబ్బయ్య మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి లను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న టీడీపీ సీనియర్ నాయకులు నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## రాజానగరం మండలం కొత్త వెలుగుబంధ గ్రామంలో పలువురిని పరామర్శించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి..





**కోరుకొండ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** రాజానగరం మండలం కొత్త వెలుగుబంధ గ్రామానికి చెందిన పలువురిని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు.రాజానగరం మండలం కొత్త వెలుగుబంధ గ్రామం జనసైనికుడు ప్రగడ చిన్ని పురుగుల మందు తాగి హాస్పిటల్ లో ఉన్నారని తెలుసుకుని హుటాహుటిన సూర్యాపేట నందు వడియార్ హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకున్నారు. మనోధైర్యం చెప్పడం జరిగింది.అదే గ్రామానికి చెందిన జనసైనికుడు దాసరి సతీష్ కుమారుడు అనారోగ్యంతో గూడూరి శ్రీనివాసరావు హాస్పిటల్ లో ఉన్నారని తెలుసుకుని అక్కడికి వెళ్లి బాబును చూసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని వారి తల్లిదండ్రులకు వెంకటలక్ష్మి మనోధైర్యం చెప్పారు. వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై చేపడుతున్న పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఆలయ ఈవో, చైర్మన్ లు

**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** ఇంద్రకీలాద్రి పైశ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గురువారం మధ్యాహ్నం పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా కొండపై జరుగుతున్న పలు పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, ఇంజినీరింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయం నుండి ఘాట్ రోడ్డు వైపు వెళ్లే మార్గంలో భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా కాలిబాట వెడల్పు పనులను పరిశీలించారు. అలాగే టికెట్ స్కానింగ్ పాయింట్ వద్ద భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్ల క్రమబద్ధీకరణ ఏర్పాట్లను తనిఖీ చేశారు. కొండపై శరవేగంగా పూర్తవుతున్న నూతన ప్రసాదం పోటు, నూతన అన్నప్రసాద భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ పరిశీ



లనలో దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీమతి ఎల్. రమాదేవి, ఇతర ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి

**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు రీజినల్ ఫైర్ ఆఫీసర్ సి. హెచ్.రత్నబాబు ఆధ్వర్యంలో ఎం.జి.రోడ్డులోని తనిష్క్ జ్యువెలరీ, తనేరా షోరూమ్‌లో గురువారం ఉదయం ఆకస్మిక అగ్నిమాపక భద్రతా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన పలు అగ్నిమాపక పరికరాలు సక్రమంగా పనిచేయడం లేదని అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగించే వాణిజ్య సముదాయాలు, షోరూములు, షాపింగ్ మాల్స్‌లో అగ్నిమాపక భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండాలని తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలో అగ్నిమాపక పరికరాల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు.తనిఖీలలో గుర్తించిన లోపాలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి, పని చేయని అగ్నిమాపక పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించి పూర్తి స్థాయిలో



పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని అగ్నిమాపక వ్యవస్థలను నిర్వహించాలని సూచిస్తూ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వీఎంసీ ఫైర్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకం కావడానికి టీడీపీ డోర్ టూ డోర్ కార్యక్రమం దోహదం చేస్తుంది - ఎమ్మెల్యే గద్దె

**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ద్వారా ప్రజలతో మమేకం కావడానికి దోహదం చేస్తుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.గురువారం ఉదయం తూర్పు లోని 5వ డివిజన్‌లో టిడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ డోర్-టు-డోర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ద్వారా వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అందని సంక్షేమ పథకాల గురించి తెలుసుకుంటున్నామని చెప్పారు. ఆ సంక్షేమ పథకాలు ఏ కారణం చేత వారికి అందడం లేదో అధికారులను అడిగి వారికి తెలియజేస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చాలా మంచి పథకం అని చాలా మంది మహిళలు చెప్పారని, ఈ పథకంలో భాగంగా తాము చాలా దేవాలయాలకు వెళ్ళామని చాలా సంతోషంతో చెప్పారన్నారు. అదే విధంగా తల్లికి వందనం పథకంలో భాగంగా పిల్లలను బడికి పంపుతున్న ప్రతి తల్లి ఖాతాకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరికి నగదు అందచేశామని గద్దె చెప్పారు. గ్యాస్ సబ్సిడీ మొత్తం కొంత మంది బ్యాంకు ఖాతాలకు జమ కాలేదని ఈ ప్రాంతంలో ఆరుగురు మహిళలు చెప్పారని, వెంటనే సివిల్ సప్లైస్ అధికార్లతో మాట్లాడి మహిళల వివరాలను వారికి అందచేశామని అన్నారు. త్వరలోనే వారికి గ్యాస్ సబ్సిడీ బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చూస్తామన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ఈ తెలుగుదేశం పార్టీ డోర్-టు-డోర్ కార్యక్రమం ప్రధాన



ఉద్దేశ్యమని గద్దె అన్నారు. ఒక ఇంటికి కనీసం మూడు, నాలుగు నిమిషాలు వెచ్చించి వారితో మాట్లాడి వారితో మమేకం కావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమం కొంచెం నెమ్మదిగా సాగినా ప్రతి ఇంటికి వెళ్ళి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. హడావుడిగా కాకుండా ఇంటింటికీ వెళ్ళి వారితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలు తెలుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పార్టీ నాయకలు నందిపాటి దేవానంద్, బచ్చులకూరి అజయ్‌కుమార్, గద్దె ప్రసాద్, దొమకొండ రవి, పేరేపి ఈశ్వర్, మల్లిఖార్జునరావు, యలమంచిలి రాజేష్, షరీఫ్, మాచర్ల ఆనంద్, రాచమల్ల ఆంజనేయులు, గల్లా రవి. శివలక్ష్మి, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో కొనసాగుతున్న మహిళా భక్తుల రద్దీ



**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రి పై ఆషాఢ సారె 23వ రోజు గురువారం రాష్ట్రవ్యాప్తంగా సారె తో మహిళా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసారు. సాయంత్రం 5 గంటల వరకు 39 సారె బృందాలు రాగా, 16231 మంది భక్తులు సారె ను శ్రీ కనకదుర్గమ్మ వారికి సమర్పించారు. సారె బృందాలకు ఉచితంగా శ్రీ అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## ఇంటింటికి తెలుగుదేశంకార్యక్రమం



**విజయవాడ, ఆగస్టు 06, నేటి శుభోదయ :** ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గురువారం నందిగామ నియోజకవర్గం 83వ బూత్ చందమామ పేట లో 2 ఏళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధిపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసి, కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ కార్యక్రమంలో టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై నారా లోకేష్ మెగా దగా !



**విశాఖపట్నం, ఆగస్టు 06, నేటి శుభోదయ :** కష్టపడి చదివి పరీక్షలు రాసిన డీఎస్సీ అభ్యర్థుల లక్ష్యాన్ని దగా చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే ఆ పదవీకి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన జీవీఎంసీ గాంధీ పార్క్ వద్ద 41వ వార్డ్ మాజీ కార్పొరేటర్, జిల్లా మునిసిపల్ విభాగం ప్రెసిడెంట్ కోడిగుడ్డల పూర్ణిమ శ్రీధర్, వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వర్ రెడ్డి, దస్మతుల మాణిక్యాలరావు, దొడ్డి బాపు ఆనంద్, పిన్నింట్ల రాజారెడ్డి, కోడిగుడ్డల శ్రీధర్, అధ్యక్షతన, స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ కనకల ఈశ్వర్,సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ, సౌత్ స్టూడెంట్స్ విభాగం ప్రెసిడెంట్ వి . టీ కృష్ణ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. నల్ల రిబ్బన్లు ధరించి నినాదాలు చేశారు. యమధర్మరాజు, చిత్రగుప్తుల నాటక ప్రదర్శనతో చంద్రబాబు నారా లోకేష్ దుర్మార్గ పాలనపై ప్రజలకు చైతన్యం పెంచేలా నాటికను రక్తికట్టించారు. యువతకి చేసిన మోసాలపై రక్త కన్నీరు వస్తున్న గాంధీ వేషధారణలో వినూత్న నిరసన చేపట్టారు. ముందుగా దక్షిణ నియోజకవర్గ పరిశీలకులు వీసం రామకృష్ణ, రాష్ట్ర సాంస్కృతిక విభాగం వంగపండు ఉషారాణి, ఉత్తరాంధ్ర స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ప్రత్యేక ఆహ్వానితులుతో కలిసి వాసుపల్లి గణేష్ కుమార్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వాసుపల్లి మీడియాతో మాట్లాడుతూ తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు దక్షిణ నియోజకవర్గ పరిధిలో 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఢిల్లీ జంతర్మంతర్లో జంజి యువత ఎవరు చేయలేనీ పోరాటంలో ప్రధాని మోదీ తలదించేలా చేశారన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవి నుండి తప్పుకునేలా పోరాడారన్నారు. విద్యార్థులతో పెట్టుకుంటే నీ గతి కూడా అంతేనని నారా లోకేష్ కు వాసుపల్లి హెచ్చరించారు. రాష్టంలో మూడు లక్షలుకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ పరీక్షలు రాస్తే ఫలితాలు వచ్చిన తర్వాత జీవోలు మార్చి, ఫలితాలు చార్ట్ మార్చి కొత్తగా స్పోర్ట్స్ కోట తీసుకువచ్చి కూటమి ప్రభుత్వము డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుందని ఆరోపించారు.యువతను మభ్యపెట్టి ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే వరకు నెలకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇవ్వాలని, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2025 పై తక్షణమే సిబిఐతో విచారణ చేపట్టాలని వాసుపల్లి కోరారు. వక్తలు వంగపండు ఉషా మాట్లాడుతూ జై జగన్ పేరు వింటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడతాయన్నారు. పేద విద్యార్థులు పక్షాన వైయస్సార్ నిలబడి ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రవేశపెడితే ప్రతి పేదవాడు ఉన్నతంగా చదువుకోవాలని, నేడు జగనన్న మూడు అడుగుల ముందుకు వేసి పేదల కన్నీటి దార తెలుసుకుని వారి అభ్యున్నతకు కృషి చేశారన్నారు. నేడు అబద్ధాలతో గద్దెనెక్కిన చంద్రబాబు విద్యార్థులను మోసం చేశారన్నారు. మెగాడీఎస్ అంటే దగా డిఎస్ గా చూసే పరిస్థితి తీసుకోవచ్చారన్నారు. ఎప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అబద్ధాలు చెప్పుకునే వస్తాడున్నారు. సూపర్ సిక్స్ పథకాలు పై ఆశపడి ఓటు వేస్తే అన్ని వర్గాల ప్రజలను ముంచేశాడు. మోసపూరిత ఇటువంటి రాజకీయ నాయకులను నమ్మొద్దు అని అన్నారు. పేద ప్రజల మట్టి కొట్టడానికి చంద్రబాబు అనేకమైన పథకాలతో మళ్లీ ముందుకు వస్తున్నాడన్నారు. ఏం పిల్లడో వెళ్దాం వస్తావా..అంటూ తన తండ్రి వంగపండు రాసిన పాట పాడి చైతన్య పరిచారు. అనంతరం వక్తలు ప్రసంగించారు. మీ లోకేష్ డిఎస్‌సి పరీక్ష పత్రాల కంటే నా పాల సీసా మూత మరింత గట్టిగా ఉంటుందంటూ...అలాగేనా డైపియర్ లీక్ అవ్వదు కానీ లోకేష్ డిఎస్‌సి పరీక్షలు లీక్ అవుతాయంటూ చేసిన చిన్నారుల నిరసన ఆకట్టుకుంది. 41 వ వార్డు మాజీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కోడిగుడ్ల శ్రీధర్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాపు ఆనంద్ సారథ్యంలో యమధర్మరాజు చిత్రగుప్తుల నాటకం ప్రదర్శన జరిగింది. 30 వ వార్డు అధ్యక్షులు దశమంతల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో తీన్మార్, నృత్యాలు చేయగా నీలాపు సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వినూత్న నిరసనలో భాగంగా పేకాట ఆడి గెలిచిన వారికి డీఎస్సీలో నియామకాలు ఇచ్చే విధంగా నారా లోకేష్ విధి విధానాలను ఎద్దేవా చేశారు. మొదటిరోజు నిరసన ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు దీక్షలో కూర్చున్న వైసీపీ. వార్డు అధ్యక్షులు నిమ్మరసం తాగి దీక్ష విరమించారు.కార్యక్రమంలో స్టేట్ జిల్లా, నియోజకవర్గం,వార్డ్ స్టూడెంట్, యూత్ అధిక సంఖ్యలో యువత, విద్యార్థులు, మహిళలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .